వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 27 జూలై 2023

ఓరంపాడు రోడ్డు ప్రమాద బాధితులకు ఉదారంగా ప్రభుత్వసాయం

ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట ఆర్బన్, జులై 26 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో గాయపడిన శంకరయ్య కుటుంబానికి 2 లక్షల చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

చిన్నఓరంపాడు వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టిసి బస్సులో ప్రయాణిస్తున్న వారిని రాష్ట్ర ప్రభుత్వం ఉదారంగా ఆదుకుందని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. బుధవారం తన కార్యాలయంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఉమర్ హమీద్, శంకరయ్య కుటుంబాలకు 2 లక్షల చొప్పున చెక్కులను తహశీల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే ముఖ్యమంత్రి జగన మోహన్‌రెడ్డి స్పందించి మృతులకు 10 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించడమేగాకుండా వెంటనే మృతుల కుటుంబాలకు అందేలా చూడాలని ఆదేశించారన్నారు. తీవ్రంగా గాయపడిన కుటుంబాలపై ఆర్థికభారం పడకుండా మానవత్వంతో 2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నేతలు తంబెల వేణుగోపాల్‌రెడ్డి, ఖాజామొహిద్దీన్, మురళీఆచారి, బీమరాజు ఆనం నాగేంద్ర, మండల సర్వేయర్ వెంకటసుబ్బయ్య, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డికేటీభూముల ఆక్రమణలపై ఉపక్షించబోం

జేసీ పర్వాన్ అహ్మద్

పీలేరు,జూలై 26 ప్రభాతవార్తః

ప్రభుత్వ డీకేటీ భూముల ఆక్రమణలపై ఎంతటి వారున్నా ఉపేక్షించబోమని శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్వాన్ అహ్మద్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన పీలేరు మండలంలోని గూడరేవుపల్లె పంచాయతీ పరిధిలోని ఆక్రమిత భూములను పరిశీలించారు. నూనెవిత్తుల కర్మాగారం ఆవరణం ప్రహరీ ఆనుకుని ఉన్న సర్వే నెంబరు 198, 760-4లోని ప్రభుత్వ భూములను కొందరు అక్రమార్కులు చదును చేసి ఆక్రమించడానికి యత్నించారు. ఈభూముల రికార్డులను పరిశీలించారు. ఇవి ప్రభుత్వ భూములు కావడంతో రెవెన్యూ సిబ్బంది చేత హెచ్చరిక బోర్డులను ఏర్పాటుచేయించారు. అనంతరం పీలేరు తహశీల్దారు కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ సిబ్బంది కొరతగా ఉందని గుర్తించి పూర్తి స్థాయిలో సిబ ందిని నియమించేందుకు జిల్లా పరిపాలనాధికారి దృష్టికి తీసుకెళతామని జేసీ అన్నారు. జేసీ వెంట తహశీల్దారు ధనుంజయ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లాలో వర్షాలతో ఎక్కడ పట్టినా చిత్తడే..!!

- రోజువారీ కార్యకలాపాలపై ప్రభావంతో అస్తవ్యస్తంగా జనజీవనం..!!
- ఆయకట్టు ప్రయోజనాలు అనుమానమే - చెరువుల భద్రతపై ఆందోళన
- చెరువులు.. కుంటలు.. మడుగులు నిండేది అనుమానమే..
- చెయ్యేరు.. గుంజన.. పుల్లంగేరు.. పెన్నా నదుల్లోకి వర్షపునీరు చేరిక

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)

బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల అవర్తనం ఫలితంగా రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నా అన్నమయ్య జిల్లాలో మాత్రం ఎడతెరిపి లేకుండా తెలికపాటి నుండి ఒక మోస్తరు వర్షపుజల్లులు భారీగా మూడురోజులుగా పడుతూనే ఉన్నాయి. అప్పుడప్పుడు పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. మరో రెండు రోజులు వర్షాలు పడే పరిస్థితులున్నాయని వాతావరణశాఖ ద్వారా తెలుస్తోంది. కిందటి నెలతో పోల్చుకుంటే ఈ నెలలో పడుతున్న వర్షపాతం కొంతవరకు మెరుగని చెప్పవచ్చు. చాలా చోట్ల ఆకాశం మేఘావృతమై ఉంటోందిఈ వర్షపుజల్లులు నిరాఘాటంగా పడుతుండడంతో ఎక్కడ పట్టినా చిత్తడిగా మారడం, అపరిశుభ్రత కారణంగా దుర్వాసన వెలువడుతుండడంతో అన్ని వర్గాల ప్రజలకు బేజారనిపిస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా మరమత్తులు లేని రహదారుల్లో వర్షపునీటి కుంటలు ఏర్పడి పాదచారులతో పాటు వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. నిరాఘాటంగా వర్షపుజల్లులు పడుతుండడంతో రోజువారీ జరిగే కార్యకలాపాలపైనా తీవ్ర ప్రభావం పడుతోంది. రాకపోకలపై ప్రభావం చూపిస్తూ అస్తవ్యస్తంగా జనజీవనం తయారైంది. మరో రెండు రోజుల పాటు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో జిల్లాలో సాధారణ జనానికి ఇబ్బందులు తప్ప ప్రయోజనం లేదు. ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో పడుతున్న వర్షాలను చూస్తే ఈ ఖరీఫ్‌లో ఆయకట్టు ప్రయోజనాలు మెరుగవుతాయన్న నమ్మకం సన్నగిల్లుతుంది. అయితే భూగర్భజలాలు వృద్ధి చెందడంతో బావులు, బోర్ల క్రింది రైతులు ప్రయోజనాలు మెరుగైనట్టే. నిరాఘాటంగా పడుతున్న వర్షాలతో జిల్లా వ్యాపితంగా చెరువులు, వాగులు, వంకలు నిండకపోయినా సాగునీరు వచ్చి చేరుతుండడం శుభపరిణామం. గతంలో భారీ వర్షాలతో ఇక్కడ ఫించా, అన్నమయ్య ప్రాజెక్టులు కొట్టుకుపోయిన అంశాన్ని దృష్టిలో ఉంచుకొని రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడి చెరువులు, వంకలు, వాగులు, మడుగుల్లోకి భారీగా సాగునీరు వచ్చి చేరితే వీటి భద్రతపై ఆయకట్టు రైతుల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కనుక జిల్లాలోని అన్ని చెరువుల భద్రతపై ఇరిగేషన్ శాఖాధికారులు దృష్టి ఇప్పుడే కేంద్రీకరించడం ఎంతైనా అవసరమని రైతులంటున్నారు. ఇంకా వర్షాలు పడుతూనే ఉండడంతో అన్ని వర్గాల ప్రజలు, రైతుల్లో చెరువుల భద్రతపై ఒక్కింత ఆందోళన గత అనుభవాలతో కనిపిస్తుండడం సహజమే అనిపిస్తోంది. జిల్లాలో చెయ్యేరు, గుంజన, పుల్ల ంగేరు, పెన్నా, ఫించాలలోకి వర్షపునీరు వచ్చి చేరుతున్నది. గతంలో వచ్చిన తుఫాన్‌ల కారణంగా చాలా చెరువులు, వంకలు, కుంటలు పలు రకాలుగా దెబ్బతిని ఉన్నాయంటున్నారు. అప్పట్లో ఆధికారులు కొన్ని చెరువులను గుర్తించి ప్రత్యేకంగా వీటి భద్రతకు చర్యలు తీసుకున్నారు. రానున్న రోజుల్లో ఇలాంటి పరిస్థితులు ఎదురుకాక ముందే ముందస్తు జాగ్రత్తలపై దృష్టి పెట్టాలని ఆయకట్టు రైతులు అటు ఇరిగేషన్ శాఖకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ జిల్లా కరవుకు నిలయమై ఎక్కువశాతం వ్యవసాయం వర్షాధారం పైనే ఆధారపడి ఉంటు ంది. పెన్నా, పించా, గుంజన, చెయ్యేరు నది ప్రాంతాలలో ఊట కాలువలు, తడి బావులు, కాలువల ద్వారా చెరువులకు సాగునీటిని అందుకుంటూ రైతులు వ్యవసాయం చేస్తూ వస్తున్నారు. జిల్లాలో అన్నమయ్య, ఫించా జలాశయాలు కొట్టుకొని వెళ్ళడంతో వీటి క్రింది ఆయకట్టుకు సాగునీరు అందని పరిస్థితులు తప్పవు. అనేక చెరువులు, కుంటలు, మడుగుల కట్టలు గతంలో వచ్చిన జవాద్, ఇతర తుఫానుల వరదనీటి ప్రవాహానికే దెబ్బతిన్నట్టు చెపుతున్నారు. అలాగే కాలువలు కూడా దెబ్బతిన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులలో ఇరిగేషన్ అధికారులు తిరిగి వర్షాలు మొదలైనందున చెరువులకు, మడుగులకు, వంకలకు ఎలాంటి ప్రమాదాలు ఎదురుకాకుండా ముందస్తు జా గ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే రాష్ట్రంలో 6 జిల్లాలకు రెడ్ అలర్ట్, 13 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించడం జరిగింది. అయితే ఈ వర్షాలతో జిల్లాకు ఏ మాత్రం ముప్పు కనిపించకపోయినా మరో రెండు రోజుల పాటు వర్షాలుంటాయంటున్నందున లోతట్టు ప్రాంతాల్లో నివాసముండే వారి పట్ల అప్రమత్త అవసరం. జిల్లాలోని 32 మండలాల్లో సగం మండలాల్లో వర్షానికి వరిపంటతో పాటు, ఉద్యానవన పంటలైన అరటి, బొప్పాయి, నిమ్మ తదితర పంటలకు తీవ్రనష్టం తీసుకొచ్చినట్టు తెలుస్తోంది. వర్షంతో రహదారులు భవనాలు,, విద్యుత్తు, పంచాయతీరాజ్ శాఖలకు నష్టాలు తెచ్చిపెట్టాయి, నష్టం ఏ స్థాయిలో ఉంటుందన్నది వర్షాలు నిలిచిన తరువాత కాని అంచనాకు రాలేని పరిస్థితులున్నాయి. హైవేతో పాటు, గ్రామీణ ప్రాంతాలలో రహదారులు భారీగా దెబ్బతిన్నాయి. ఎక్కడ పడితే అక్కడ గుంటలమయమైపోయింది. అన్నమయ్య జిల్లాలో వర్షాలతో ఎటువంటి ప్రాణనష్టం కలగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని, పాతకాలం నాటి మిద్దెలు, కొట్టాలు, పూరిగుడిసెల్లో నివాసం ఉండే వారిని అప్రమత్తంగా ఉండేలా తెలియజేయమని, ప్రాణ నష్టాన్ని నివారించమని, రోడ్లు చీలినా, మూగ జీవాల ప్రాణనష్టం జరిగినా వెంటనే తెలియజేయాలని, వరద నష్టాలకు సంబంధించి సమాచారాన్ని సంబంధిత విఆర్ఓ, తహసిల్దార్‌ల దృష్టికి తీసుకురావాలని ఉన్నతాధికార్లు ఆదేశాలిచ్చినట్టు సమాచారం.

ఎవరి మాట వినాలో...

అయోమయంలో సచివాలయం ఉద్యోగులు

రాయచోటి జులై 26, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో ప్రవేశపె ట్టిన సచివాలయం వ్యవస్థ అందులో పని చేస్తున్న ఉద్యో గులు అయోమయంలో ఉంటూ ఒత్తిడికి గురవుతున్నారు ప్రభుత్వం నిర్దేశించిన జాబ్ చార్ట్ మాట అటు ఉంచితే పై అధికారుల పరస్పర విరుద్ధమైన ఆదేశాలు వారిని ఒత్తిడికి గురిచేస్తున్నాయి శాఖాపరంగా పై అధికారులు చెప్పింది చేయాలో తమకు వేతనం చెల్లిస్తున్న సచివాలయం కార్య దర్శి చెప్పిన విధులకు ప్రాధాన్యం ఇవ్వాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు. వాస్తవానికి వార్డు గ్రా మ సచివాలయాల వ్యవస్థ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కిం ద ఏర్పాటు అయింది ఆ ప్రకారం వారిని పర్యవేక్షించే అధి కారం సంబంధిత కార్యదర్శి మండల స్థాయిలో ఎంపీ డీవోకే ఉంటుంది దీనికి తోడు కార్యదర్శులు సచివాలయ సిబ్బందికి డ్రాయింగ్ అధికారులుగా వ్యవహరిస్తున్నారు అయితే అక్కడున్న వ్యవసాయ ఉద్యాన మత్స్య రెవెన్యూ మహిళా రక్షణ విద్యుత్ వంటి సాంకేతిక సిబ్బంది విష యంలో రెండు శాఖల అజమాయిషి కొనసాగుతుంది వ్యవసాయ ఉద్యాన వన రెవెన్యూ వంటి అంశాల్లో పనులు నిర్వహించాల్సిన సందర్భాల్లో సంబంధిత అధికారులు ఎంపీడీవోలను సంప్రదించకుండా సచివాలయ సిబ్బందికి నేరుగా ఆదేశాలు జారీ చేస్తున్నారు శాఖాపరమైన పనుల కోసం పిలిపిస్తు న్నారు ఇలాంటి సమ యాల్లో సచివాలయ సిబ్బంది ఎంపీడీవోలకు గాని తమ డ్రాయింగ్ అధికారు లుగా ఉన్న కార్యదర్శులకు గాని కనీస సమాచారం కూడా ఇవ్వడం లేదు కొన్ని సందర్భాల్లో వివాదాలు చోటు చేసు కుంటున్నాయి సచివా లయాల్లో పనిచేస్తున్న వారంతా వివి ధ శాఖల్లో సేవలు అందించాల్సి ఉన్నం దున తమతోనే వా రి విధులు ముడిపడి ఉంటాయి అని శాఖాపరమైన పను లు అప్పగించడంలో తప్పేంటని ఆయా శాఖల అధికారు లు అభిప్రాయపడుతున్నారు సచివాలయాల్లో పనిచేస్తున్నా రు. కాబట్టి వారిని నియంత్రించే బాధ్యత అధికారం తమ దేనని ఎంపీడీవోలు అంటున్నారు ఏ పని ఉన్న తమకు తెలియజేయాలి తప్ప నేరుగా సిబ్బందికి చెప్పి రప్పించడం మంచి సంప్రదాయం కాదన్నది వీరి అభిప్రాయం వివిధ సందర్భాల్లో అటు శాఖ అధికారులు ఆదే శాలు కాదనలేక ఇటు డిడివోలకు సమాధానం చెప్పలేక సచివాలయ సిబ్బంది ఇరకాటంలో పడిపోతున్నారు సమస్యను మండల స్థాయి అధికారులు జిల్లా అధికారులకు చేరవేస్తున్న దీనిపై నిర్ణయం తీసుకునే అధికారం ప్రభుత్వానిదే కావడంతో పరిష్కారానికి నోచుకోవడం లేదు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఈ సమస్యపై ప్రభుత్వమే స్పష్టత ఇవ్వాలని సచివాలయ సిబ్బంది అభిప్రాయ పడుతున్నారు. సమస్య తలెత్తుతున్న మాట వాస్తవమే కొన్ని సందర్భాల్లో సమస్యలు తలెత్తున మాట వాస్తవమే సచివాలయాల్లో వివిధ శాఖల్లో పని చేస్తు న్న సహాయకులు ఆయా శాఖ అధికారుల ఆదేశాల మేర కు పనులపై వెళ్తున్న సమయాల్లో ఎంపీడీవోలకు ఎటు వంటి సమాచారం ఉండడం లేదు ఇది ఇబ్బం దికరమే ప్ర భుత్వం పరిష్కారం చూపే వరకు ఈ పరిస్థితి ఉంటుం దని సంబంధిత అధికారులు తెలిపారు.

టమోటా రైతులకు పండగే..పండగ

మదనపల్లెలో కిలో టమోటా రూ.168

మార్కెట్‌యార్డులో అత్యధిక ధర ఇదే తొలి - 30కిలోల బాక్స్ రూ.5040

మదనపల్లె, జులై 26 ప్రభాతవార్త :

టమోటా రైతులకు పండగే పండగ అంటూ ఎటు చూసినా చర్చించుకోవడం జరుగుతోంది. బుధవారం మద నపల్లె టమోటా మార్కెట్‌యార్డులో కేజి టమోటా రూ.168 లు అత్యధిక ధర పలికింది. మార్కెట్‌యార్డు ఏర్పడినప్పటి నుంచి టమోటాకు ఇంత ధర పలకడం ఇదేనంటూ అధికారు లు చెబుతున్నారు. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాం డ్ ఏర్పడడం వల్ల ధరలు ఊహించని విధంగా పెరిగాయం టూ వ్యాపారస్తులు చెబుతున్నారు. పదికిలోల టమోటా బాక్స్ మొదటిరకం రూ.1560నుంచి 1680ల వరకు ధర పలికింది. 30కేజీల బాక్స్ రూ.5040లు ధర పలికింది. 361 మెట్రిక్ టన్నులు మార్కెట్‌కు వచ్చాయి. దిగుబడి తగ్గ డం, ఇతర రాష్ట్రాల్లో టమోటాకు డిమాండ్ ఏర్పడడంతో గత 26 రోజులుగా ధరలు ఘననీయంగా పెరిగాయి. సామా న్య ప్రజానీకానికి టమోటా అందుబాటులో లేని విధంగా ధరలు పెరిగాయి. హోల్‌సేల్ ధరలు మార్కెట్‌లో కిలో రూ. 168లు ఉంటే బయట ప్రాంతాల్లో కిలో రూ.200ల వరకు ధరలు పలుకుతున్నాయి. టమోటాలను కొనుగోలు చేయా లంటేనే వినియోగదారులు బొబెలెత్తుతున్నారు. టమోటాకు బంగారు ధరలు పలుకుతుండడంతో సాగు చేసిన టమోటా రైతులు ఆనందోత్సవాల్లో ఉంటున్నారు. మార్కెట్‌యార్డులో కూడా ఎలాంటి జాక్‌పాట్, కమీషన్ లేకుండా చైర్‌పర్సన్ తట్టి శారదమ్మ, డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి సెక్రటరీ అభిలాష్‌లు మార్కెట్‌యార్డులో ఫిర్యాద్ బాక్సులు ఏర్పాటు చేశారు. రైతులకు అన్ని విధాల సౌకర్యాలు సైతం కల్పిస్తున్నారు. ఈ ధరలు ఇంకా ఎన్నాళ్ళు ఉంటాయంటూ పలువురు చర్చించుకోవడం జరుగుతోంది. రాష్ట్రంలోనే టమోటా వ్యాపార లావాదేవీలకు మార్కెట్‌యార్డు పేరు పొందింది. ఏది ఏమైనా టమోటా ధరలు ఆకాశానంటు తుండడంతో టమోటాను బంగారు వస్తువులా చూసుకొం టున్నారు. మార్కెట్‌యార్డు అధికారులు సబ్సిడీ ధరతో టమోటాలు కొనుగోలు చేసి రైతు బజార్లకు ఎగుమతి చేస్తు న్నారు. రైతుబజారులో ప్రభుత్వం తరపున అధికారులు కిలో రూ.50లకే విక్రయిస్తున్నారు.

బద్వేలు, మైదుకూరు నియోజకవర్గాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తాం

- ఇన్‌ఛార్జ్ మంత్రి ఆదిమూలపు సురేష్

కడప, జూలై 26 ప్రభాతవార్త :

వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంఘం, కడప వారి ఆధ్వర్యంలో పిఎంఏజెడ్‌పై పథకం ద్వారా ప్రకృతి వ్యవసాయం చేయుచున్న షెడ్యూల్డ్ కులముల రైతులకు విత్తన పంపిణీ కార్యక్రమం జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యు లు ఆదిమూలపు సురేష్ చేతుల మీదగా జరిగింది. ఈ సందర్భం గా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ మాట్లాడు తూ జిల్లాలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతాంగానికి రైతే రాజు వ్యవసాయం ఒక పండగలా ఉండాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమం త్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గా ల దళిత రైతులకు అనేక సంక్షేను పథకాలను ప్రవేశపెట్టి వారి చేరువ చేస్తున్నారని చెప్పారు. రైతు భరోసా కేంద్రాలు, స్టోరేజీలు, శీతలీకరణ స్టోరేజీలు రైతులకు ఏర్పాటు చేయడం జరిగిందని రైతు భరోసా కేంద్రాలు రైతులకు దేవాలయాలని చెప్పారు. చుక్క ల భూములను తొలగిస్తూ పేదలకు యాజమాన్య హక్కుతో పంపి ణీ చేయడం జరిగిందని వారి అవసరాల నిమిత్తం వాడుకు నేందుకు సౌలభ్యం కల్పించడం జరిగిందన్నారు. షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థ ద్వారా సేంద్రీయ పద్ధతులలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న షెడ్యూల్డ్ కులాల రైతులకు రూ.10 వేలు విలువగల విత్తనములు, ఉపకరణములు సబ్సిడీగా మంజూరు చేయుటకు ప్రభుత్వం నిర్ణయించడం అయినదని అన్నారు. రైతు అధికారిక సంస్థ జిల్లాలో సేంద్రీయ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయ ప్రకృతి వ్యవసాయం చేయుచున్న 737 మంది షెడ్యూల్డ్ కులముల రైతులను గుర్తించడం జరిగిందన్నారు.

పాడిపంటలకు పుట్టినిల్లు మైదుకూరు..

వ్యవసాయ ఉద్యాన, పశుసంపదకు పుట్టినిల్లు అయిన మైదు కూరు నియోజకవర్గానికి రాష్ట్ర స్థాయి గుర్తింపు తీసుకువస్తామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయ న్నారు. వ్యవసాయ మార్కెటింగ్ రంగాల్లో అభివృద్ధితో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఎమ్మెల్యే రఘురా మిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన పంటలకు గుర్తింపుకు ముఖ్యమంత్రి చొరవ చూపుతున్నారు. రానున్న రోజుల్లో మైదుకూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధిలోకి అధికారుల కృషితో తీసు కువస్తామన్నారు.

వ్యవసాయం ఒక పండుగలా ఉండాలి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వ్యవసాయానికి ప్రాధాన్యతమిస్తూ రైతే రాజు - ఒక పండగల ఉండాలని ప్రతి బడుగు బలహీన దళిత రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందని జిల్లా ఇన్చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ భరోసా కేంద్రాలు, సిహెచ్‌సీలకు వ్యవసాయ యాంత్రికీకరణ పథకం క్రింద రూ.6.32 కోట్లు పరికరాలకు మంజూరు కాగా అందులో రూ.2.52 కోట్లు సబ్సిడీ లబ్ధి అందుతుందన్నారు. ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవచూపి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. అంకితభావంతో పనిచేస్తూ ముందుకు సాగు తున్నారన్నారు. జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతి నిధుల కృషి, సహకారం ప్రశంసనీయం అన్నారు. రానున్న రోజుల లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధిపథంలో తీసుకుపోయేం దుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్వో గంగాధర్ గౌడ్, జడ్పీ సిఈవో సుధాకర్ రెడ్డి, డిపివో ప్రభాకర్ రెడ్డి, నియోజ కవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయం ఒక పండుగలా ఉండాలి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వ్యవసాయానికి ప్రాధాన్యతమిస్తూ రైతే రాజు - ఒక పండగల ఉండాలని ప్రతి బడుగు బలహీన దళిత రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందని జిల్లా ఇన్చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్

రోడ్డు పనులను అడ్డుకున్న మున్సిపల్ వైస్ ఛైర్మెన్‌పై నిరసన

ఓట్లు వేసి గెలిపించినందుకు అభివృద్ధిని అడ్డుకుంటారా?

20 ఏళ్లుగా రోడ్డుకు నోచుకోని రూపరాంపేట శివాలయం రోడ్డు

ప్రజా ప్రతినిధి తీరుపై నిరసన తెలిపిన ప్రజలు

బద్వేలు, జూలై 26 ప్రభాతవార్త :

నిరసన తెలుపుతున్న ప్రజలు.

20 సంవత్సరాలుగా రోడ్డు లేక అవస్థలు పడుతూ వర్షం వచ్చిందంటే కాలు పెడితే జారి పడే పరిస్థితిగా మారిన రోడ్డుకు నేడు మోక్షం వస్తే పని చేయనివ్వకుండా అడ్డు కోవడం ఎంత వరకు సమంజసం అని రూపరాంపేట శివాల యం రోడ్డుకు సంబంధించిన ప్రజలు నిరసన తెలిపారు. మున్సిపల్ వైస్ ఛైర్మెన్ సాయి కృష్ణకు ఓట్లు వేసి గెలిపిస్తే అభివృద్ధిని అడ్డుకుంటారా? ఇదెక్కడి న్యాయం? ప్రజలు ఇంతగా ఇబ్బందిపడుతుంటే సహకరించవలసిందిపోయి ఇలా చేస్తారా అని వార్డు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా రోడ్డుకు మోక్షం రాసప్పటికీ నేడు కొందరి పుణ్యమా అంటూ రోడ్డు మంజూరై పనులు జరుగుతుంటే తన స్వలాభం కోసం రోడ్డు వేయవద్దని తన మిల్లు వద్ద రోడ్డు ఎత్తు తగ్గించాలని కోరడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఇలా చేయడం వలన కాంట్రాక్టర్ రోడ్డు వేయక పోతే భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయని ఇప్పటికే ఎన్నో సార్లు ఈ రోడ్డున ఎంతో మంది కిందపడిన సంఘటనలు లేకపోలేదు. వర్షం వచ్చిందంటే ద్విచక్ర వాహనం వెళ్ళాల ంటేనే కష్ట తరం. ఇక కాలి నడకన వెళ్ళేవారి పరిస్థితి దయ నీయంగా ఉంటుంది. ఇటువంటి సమయంలో ప్రజా ప్రతిని ధులు సహకరించవలసిందిపోయి వారే అడ్డుకుంటే పరిస్థితి ఏమిటని నిరసన తెలిపారు. దీనికి తోడు తెలుగుదేశం నాయకులు కూడా ప్రజలకు మద్దతు తెలపడంతో విషయం నియోజకవర్గం అంతా వ్యాపించింది. ఈ విషయంపై వైసీపీ నాయకులు స ్పందించినా రోడ్డు విషయంలో ఎవరు అడ్డొచ్చినా ఒప్పుకునేది లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తోడు రోడ్డు ప్రారంభించిన రోజే ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు మధ్య గొడవ జరిగిన విషయం తెలిసిందే. ప్రారంభమైన్నప్పటి నుండి రోడ్డు విషయంలో జరుగుతున్న వ్యవహారంపై ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మెన్ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నా ఏమీ చెప్పకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓట్లు వేసి గెలిపించిన పాపానికి మాకు ఇలాంటి పని జరగవలసిందేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఖచ్చితంగా రోడ్డు వేసి తీరాలని, లేకపోతే నిరసన ఉధృతం చేస్తామని అన్నారు.

రొచ్చు రొచ్చుగా వీధులు ..!

రాయచోటి, జూలై 26 ప్రభాతవార్త :

వాయుగ్య బంగాళాఖాతంలో ఉపరితల అవర్తనానికి నైరుతి రుతుపవ నాలు తోడు కావడంతో అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా మంగళవారం బుధ వారాల్లో ముసురు పట్టుకుంది దీంతో చిరుజల్లుల నుంచి మోస్తారు వర్షం కురవడంతో రోడ్లు వీధులు రొచ్చు రొచ్చుగా మారాయి. గడిచిన రెండు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గుముఖం పట్టడంతో అన్న మయ్య జిల్లా వ్యాప్తంగా చల్లబడింది. ప్రయాణికులు ఇక్కట్లు ఎదుర్కోగా బయటకు రాలేక అనేకమంది ఇబ్బందులు పడ్డారు. కాగా రాయచోటి పట్టణంలో అసలే దెబ్బతిన్న రోడ్లపై ఏర్పడిన గుంతల్లో వర్షపు నీరు నిలవడంతో వాహనదారుల అవస్థలు పడుతున్నారు. రాయచోటి పట్టణం లో భారీగా నిర్మాణాలు చేపట్టి రోజురోజుకు పట్టణం విస్తరణ పెరిగింది. దీంతో రోడ్లు డ్రైనేజీలు త్రాగునీరు కరెంటు ఏర్పాటు చేయడంలో మున్సిపాలిటీ ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేయలేక పోతుంది. పట్టణంలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. డ్రైనేజీలు సక్రమంగా లేకపోవడం ఇళ్లలోని మురుగునీరు ప్రవహించడానికి డ్రైనేజీలు లేవు దీనితో ఇళ్ళ ముందర మురుగునీరు నిలుస్తున్నది. పట్టణంలో ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం తో దెబ్బలు ఏర్పడుతున్నాయి వర్షాలకు ఈ దెబ్బలు కుళ్లి దుర్వాసన వెద జల్లుతున్నాయి. దీంతో ఈగలు దోమలు వృద్ధి చెంది పట్టణ ప్రజలపై రాత్రులు దాడి చేస్తున్నాయి దీంతో పట్టణ ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. ఇకనైనా మున్సిపాలిటీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పట్టణాన్ని అభివృద్ధి చేయాల్సిన అవ

ఉపాధ్యాయులు నిత్య విద్యార్థిగా ఉండాలి

కడప ఎడ్యుకేషన్, జులై 26, ప్రభాతవార్త:

ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి లాగా బోధన అభ్యసన ప్రక్రియలో నూతన పద్ధతులు మెలకువలను అవగాహన చేసుకొని పాఠశాల తర గతి గదిలో విద్యార్థులకు బోధనా అభ్యసన ప్రక్రియ సాగించాలని కడప మండల అడ్మినిస్ట్రేటివ్ విద్యా శాఖాధికారి పాలెం నారాయణ సూచించారు. కడప నగరంలోని నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్ నందు 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి మొదటి కాంప్లెక్సు సమావేశాలను తనిఖీ చేశారు. ప్రతి ఉపాధ్యాయుడు కాంప్లెక్సు సమావేశాలలో జరిగే శిక్షణ కార్య క్రమాలను సద్వినియోగం చేసుకొని తరగతి గదిలో విద్యార్థులను వాటికి అను గుణంగా అర్థం చేసుకునే విధంగా తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్ ప్రధానోపాధ్యాయులు నాగమణి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలంఖాన్‌పల్లె ప్రధానోపాధ్యాయులు ముని రత్నమ్మ, సీఎంఆర్‌టీ కృష్ణా, మురళీ పాల్గొన్నారు.

కాశీ విశ్వనాథస్వామి దేవాలయానికి డమరుకం వితరణ

బద్వేలు అర్బన్, జూలై 26

ప్రభాతవార్త :

పామూరి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను సత్కరిస్తున్న ఆలయ వేద పండితులు సత్యనారాయణ శర్మ.

శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవాలయం నిర్మాణమునకు పలువురు దాతలు సహాయ సహకారాలు అందజేయడం సంతోషకరం అని పలువురు కమిటీ సభ్యులు అన్నారు. పట్టణంలోని వెంకటేశ్వర మెడికల్ ఏజన్సీ యజమాని పామూరి వెంకటేశ్వర్లు, సతీమణి రాధ కుటుంబ సభ్యుల సహకారంతో శ్రీకృష్ణదేవరాయ నగర్ సమీపంలో వెలసిన శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవాలయానికి బుధవారం సుమారు 20 వేల రూపాయలు విలువ చేసే డమరుకం (వాయిద్య గంట)ను ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు వంకెల పోలిరెడ్డి, సెక్రటరి సత్యనారాయణ శర్మ, వైస్ ప్రెసిడెంట్ పోకల అనసూయ, ట్రెజరర్ బాల చెన్నయ్య, రామనబోయిన పుల్లయ్య, దుద్దుకూరు సత్యనారాయణ, బసివి ఆదినారాయణ, ఆవుల వెంకటరమణ, తుపాకుల సాయి తరుణ్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులకు అప్పచెప్పారు. అనంతరం ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు వంకెల పోలిరెడ్డి, సెక్రటరి సత్యనారాయణ శర్మ మాట్లాడుతూ శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవాలయ నిర్మాణానికి పలువురు దాతలు సహృదయంతో ముందుకొచ్చి సహకరించడం వల్లనే ఆహ్లాదకరమైన వాతావరణంలో అత్యంత వైభవంగా దేవాలయ నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా ఆలయంలో స్వామివారి పూజా సమయంలో డమరుకం (వాయిద్యం గంట) లేకపోవడంతో గమనించిన స్థానికంగా నివాసం ఉండే శ్రీ వెంకటేశ్వర మెడికల్ ఏజన్సీ యజమాని పామూరి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు ముందుకొచ్చి గంట వితరణ చేయడం సంతోషకరం అన్నారు. మరి కొందరు దాతలు ముందుకొచ్చి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకూ ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలందరికి కూడా ఆ శివుని అనుగ్రహం ఉండాలని వారు ఆకాంక్షించారు.

కడప ఉక్కుపై కేంద్రం మోసపూరిత వైఖరి : సీపీఎం

జమ్మలమడుగు, జులై 26, ప్రభాతవార్త:

కడప ఉక్కుపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మరోసారి మోసపూరిత వైఖరితో రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని సీపీఎం జమ్మలమడుగు కార్యదర్శి వీరణాల శివ నారాయణ తెలిపారు. స్థానిక ఎన్జీవో కార్యాలయం నందు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా శివనారాయణ మాట్లా డుతూ పార్లమెంటు సమావేశాలలో కేంద్ర సహాయ మంత్రి కడప ఉక్కు కేంద్రం ఏర్పాటు సాధ్యం కాదని స్పష్టం చేయడాన్ని సీపీఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కడప ఉక్కుపై కేంద్ర మోస పూరిత వైకరి పట్ల రాష్ట్రంలోని వైఎస్ఆర్‌సీపీ, టీడీపీ అధికార ప్రతిపక్ష పార్టీల వైఖరి స్పష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమంలో భూపేష్

జమ్మలమడుగు, జులై 26, ప్రభాతవార్త:

ముద్దనూరు మండల ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, ముద్దనూరు మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

40 లీటర్ల సారా స్వాధీనం- వ్యక్తి అరెస్టు కేసు నమోదు

పీలేరు, జూలై 26 ప్రభాతవార్తః

స్థానిక ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్‌కు బుధవారం అందిన రహస్య సమా చారం మేరకు పట్టణంలోని ఆర్టీసీ నల్లగుట్ట కాలనీలో దాడులు చేయగా అదే కాలనీకి చెందిన వెంకటరమణ,భూదేవి అనే ఆమె ఇంటి ముందు 40 లీటర్ల సారా ఉండగా మారాకను గమనించి భూదేవి పారాపోగా వెంకటరమణను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. భూదేవి అను ఆమెను ఏ2 ముద్దాయిగా ఇన్వాల్వు చేయడం జరిగిందని స్థానిక ఎస్ఈబీఓ సీఐ గురుప్రసాద్, ఎస్సై లక్ష్మీ నరసయ్య, సిబ్బంది పీసీలు లోకేష్, సుధాకర్, గంగా మహేశ్వరి పాల్గొన్నారు.

డీఆర్‌డీఏ సర్వసభ్య సమావేశం

కేవి.పల్లె, జూలై 26 ప్రభాతవార్తఃి

మండలంలోని డీఆర్‌డీఏ (వెలుగు) మండల సర్వసభ్య సమావేశాన్ని డీఆర్‌డీఏ ఏసీ రూతు, ఏపీఎం చంద్రకళ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ వ్యాపారానికి ఆధునిక సాంకేతికత జోడించి వ్యాపారాన్ని కొత్త పుంతలు తొక్కించాలని అలాంటి వారికి మంచి అవకాశం అని ప్రభుత్వం కల్పిస్తున్న ఈఅవకాశమే ఈపీఎంఈ పథకమని వ్యాపారంలో అన్ని విధాలుగా తోడ్పడి ఆధునిక సాంకేతికతతో పేద మహిళలని అసంఘటిత రంగంలో ఉన్న పెద్ద వ్యాపారస్తులకు దీటుగా పోటీగా నిలబెట్టడమే ప్రభుత్వ ప్రధానలక్ష్యమని తెలి పారు. మహిళలకు సబ్సిడీతో పాటు 90 శాతం రుణ సౌకర్యం, 35 శాతం సబ్సిడీ కలదని తెలియజేశారు. మహిళలకు ఆర్థిక అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం ఎన్నో పథకాలను మహిళల ముందుకు తీసుకొస్తుందని తెలియజేశారు. ఈఅవ కాశాలన్నింటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్వసభ్య సమావేశంలో ఈ సంవత్సరం జరిగిన లావాదేవీలను మండల స్థాయి ద్వారా గ్రామస్థాయికి సభ్యులకి తెలియ పరచడమే ముఖ్య ఉద్దేశం అని పారదర్శ కంగ ఎప్పటికప్పుడు సంఘం లావా దేవీలు తెలుసుకోవడంతో సంఘ సభ్యులు చైతన్య పరచడంలో ముఖ్యంగా మహిళలలో చైతన్యం నింపడంతో పాటు ఆర్థిక అభివృద్ధి తో ఎంతో ప్రోత్సహిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ రూతు, ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, ఏపీఎం చంద్రకళ, డీఎంజీ మధు, సీసీ చంద్రశేఖర్, మల్లికార్జున, కవిత, గ్రామసంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఏపీలో విద్యావ్యవస్థ దేశానికే ఆదర్శం

పీలేరు, జూలై 26ప్రభాతవార్తఃి

నియోజకవర్గంలోని కలికిరి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలు వైఎస్సార్ విభాగం నాయకులు మలతోటి నరేష్ ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు ప్రభుత్వంపై బురద చల్లే కార్యక్రమం చేశారు. ఈ రాష్ట్రం లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రపంచ మన్ననలు అందుకుంటుంటే తట్టుకోలేక కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ముందు ఎన్నడూ లేని విధంగా విద్యా వ్యవస్థ ఈ నాలుగు సంవత్సరాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. అదే కాకుండా 66 వేల కోట్లు ఖర్చు చేశారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులు వెలుగులు నింపిన ప్రభుత్వం సీఎం జగన్‌మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వం ఒక్క పాఠ శాల మూతపడ కుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ఇప్పటికే 65వేల కోట్లు ఖర్చు చేసిందని 1,785 స్కూళ్లు తెరిపించిన ప్రభుత్వం మన ప్రభుత్వం ఫౌండేషన్ విద్యతో ప్రాథమిక విద్యను బలోపేతం చేశారు. కూలీ పనులకు వెళ్లేవాడు వాళ్ల జీవితాలను అలానే ఉంచాలా? వారి జీవితాల్లో అభివృద్ధి ఉండ కూడదా? ఈప్రశ్నలకు ప్రతి పక్షాలు సమాధానం చెప్పి మాట్లాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

వడ్డుల సంరక్షణ కుటుంబ సభ్యుల బాధ్యత

డాక్టర్ రమేష్‌రెడ్డి

పీలేరు, జూలై 26 ప్రభాతవార్తఃి

పట్టణ సమీపంలోని గాండ్లపల్లె గ్రామం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారి రమేష్‌రెడ్డి బుధవారం గ్రామంలోని కుటుంబానికి మంచా లకే పరిమితమైన వయో వద్దులను, దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు తమ సిబ ందితో కలిసి ఆరోగ్యసేవలు అందించారు. వయస్సు పైబడి ఆరోగ్యమే సరిలేనప్పుడు వ్యక్తి శరీరంపై పట్టుకోల్పోయి నడవలేక మంచానికి లేక కుటుంబానికి పరిమితం కావడం సర్వసాధారణమని వారి శారీరక, మానసిక పరిస్థితిని కుటుంబ సభ్యులు బాధ్యతగా పరిగణించి సాను భూతితో వయో వద్దులకు ప్రేమతో సహాయ సహకారాలు అందించాలని డాక్టర్ తెలిపారు. కార్యక్రమంలో కొండయ్య, రేణుక, రాజేశ్వరి, వెంకటరత్నం ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కడప ఉక్కు నెరవేరే వరకు పోరాటం

వేంపల్లె, జూలై 26, ప్రభాతవార్త

కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఆర్థికంగా, సాంకేతికంగా సాధ్యం కాదని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో ప్రకటించడం కేంద్ర ప్రభుత్వ అహంకారానికి పరాకాష్ట అని, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం, సీపీఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాములు తీవ్రంగా విమర్శించారు. బుధవారం స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరువు, వలసలు, ఆత్మహత్యలకు నిలయంగా మారిన కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బ్రాహ్మణి స్టీల్ ప్లాంటుకు శంకుస్థాపనేసి గనులు, నీళ్లు, భూములు కేటాయించినా బ్రాహ్మణి యాజ మాన్యం పరిశ్రమ ఏర్పాటు చేయకుండా కేటాయించిన గనులను కొల్లగొట్టి, నిబం ధనలను అతిక్రమించి అడ్డగోలుగా దొరికిపోయి పరిశ్రమ నిర్మాణం ఆగిపోయిందన్నారు. వ్యక్తి ప్రయోజనాలు, స్వార్థ రాజకీయాల కోసం, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టుపెట్టిన జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలో ఓట్లు అడిగే నైతికహక్కు కోల్పోయాడన్నారు. సమావేశంలో సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి బాష, జిల్లా సమితి సభ్యులు ఓబయ్య, సీపీఐ తొండూరు మండల కార్యదర్శి మురళి, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పిద్దాం - డ్రాప్ ఔట్స్ లేకుండా చేద్దాం

- మండల ప్రత్యేక అధికారి పి. రాజశేఖర్ రెడ్డి

రాయచోటి టౌన్, జులై 26ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాల కల్పించాల్సిందిగా, డ్రాప్ ఔట్స్ లేకుండా చేద్దామని అన్నమయ్య జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అదికారి, రాయచోటి మండల ప్రత్యేక అధికారి పి.రాజశేఖర్‌రెడ్డి గ్రామ సచివాలయం ఉద్యోగులను ఉద్దేశించి అన్నారు. ఆయన బుధవారం ఉదయం మాధవరం-2 గ్రామ సచివా లయ కార్యాలయ సిబ్బందితో సమావేశమై సమీక్ష చేశారు. బడి ఈడి పిల్లలు ఎందుకు వెళ్లాలేదని, డ్రాప్ ఔట్స్ ఎందుకు ఉన్నారని సిబ్బందిని ఆయన ప్రశ్నించారు. పాత సైకంవారిపల్లె నుండి మాధవరం కు వెళ్లే రోడ్డు పాడైపోవడంతో గతంలో ఉన్న బస్సు సౌకర్యం కూడా నేడు లేనందున ఆడ పిల్లల రక్షణ దృష్టిలో పెట్టుకొని బడికి పంపడం లేదని తల్లిదండ్రులు చెప్పుతున్నట్లు సిబ్బంది ఆయనకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రద్దు నిర్మాణానికి బస్సు సౌకర్యం కోసం ప్రజాప్రతినిధులు అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఈవోపి ఆఈర్డ సురేష్‌బాబు, ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం కోఆర్డినేటర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, గ్రామసచివాలయ కార్యదర్శి షేక్ సహజియ సుల్తానా సిబ్బంది పాల్గొన్నారు.

ఇమామ్ ఖాసీం పీర్ల మెరవణి

చిన్నమండెం, జులై 26ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని పీర్లమాన్‌లో కొలువైన ఇమామ్ ఖాసీం పీర్లను బుధ వారం పురవీధులలో ఊరేగించారు. మొహరం ఉత్సవాల్లో భాగంగా పీర్లను వివిధ వేషధారణల మధ్య పాత స్టేట్ బ్యాంకు, సంత బజారు వరకు అంగరంగ వైభవంగా ఊరేగించారు. తిరిగి పీర్ల మకాన్‌లో కొలువు తీర్చారు. రాత్రి హుస్సేని ఆలం పిరును గంధం మెరవని తీసి అగ్నిగుండాలను కాల్చారు. కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని ఎర్రగుడిపాడు గ్రామం అంగన్‌వాడీ సెంటర్

కమలాపురం, జులై 26, ప్రభాతవార్త:

కమలాపురం మండలం ఎర్రగుడిపాడు గ్రామంలో సోమవారం అంగన్‌వాడీ కేంద్రానికి ఉదయం 9.45 గంటలకు కొందరిని స్కూలుకు రమ్మని కార్యకర్త పిల్లలిద్దరూ పిలవడం జరిగింది. ఈ విషయాన్ని కొందరు అంగన్‌వాడీ కార్యకర్త వద్ద తమనెందుకు స్కూలుకు పిల్వడం లేదని ప్రశ్నించగా పొరపాటైందని తెలపడం విశేషం. మరి మా ఇంటి ముందు వెనక ఉన్న వారిని పిలిపించి మమ్మల్ని మాత్రమే వేరు చేయడ మేమిటని 10 గంటలకు ఎర్రగుడిపాడు సచివాలయంలో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తను ప్రశ్నించడం జరిగింది. మీరు సెంటరు నడపకుండా కేవలం తమ ఇష్టం వచ్చినట్లు విధులను నిర్వహిస్తున్నారని, పంచాయతీ కార్యదర్శి ఎదుట కొందరు పిల్లల తల్లిదండ్రులు వాపోయారు. గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులు అంగన్‌వాడీ ఆయా, టీచర్‌పై పిర్యాదు చేస్తే వారిపైన ఆయా కేసులు పెడుతూ బ్లాక్‌మెయిల్ చేస్తూన్నట్లు వారు ఆరోపిస్తున్నారు. ఏ సమయాల్లో సెంటర్‌కు వచ్చే పిల్లలు రోడ్లపై ఆడుకోవడం జరుగుతుందో ఆ సమయం, తేదీ ప్రాంతం తెలిపే ఫొటోలు కూడా ఉన్నాయని ఇలా ఎర్రగుడిపాడు అంగన్‌వాడీ సెంటర్‌పై పలుమార్లు పలువురు ఫిర్యాదులు చేసినా పై అధికారులు వీరిని వెనకేసుకొని రావడం విశేషం. ఈ విషయంపై ప్రభాతవార్త ప్రతినిధి సీడీపీవోను ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు. ఇప్పటికైనా అధికారులు వెంటనే ఆయాను, టీచర్‌ను సస్పెండ్ చేయాలని గ్రామస్థులు ధర్నా చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

అథ్లెటిక్ కోచ్ హరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

టిడిపి సీనియర్ నేత జగన్‌మోహన్‌రాజు

రాజంపేట అర్బన్, జులై 26

ప్రభాతవార్త

అథ్లెటిక్ కోచ్ హరి పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న జగన్‌మోహన్ రాజు

రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతిచెందిన రాజంపేట అథ్లెటిక్ కోచ్ హరికృష్ణంరాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజంపేట నియోజకవర్గ సీనియర్ నేత చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. ఎల్లాగడ్డలోని విశ్రాంత హెడ్‌కానిస్టేబుల్ నరసింహరాజు నివాసానికి వెళ్లి హరికి నివాళులర్పించారు. హరి తండ్రి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎందరో విద్యార్థులకు క్రీడల పట్ల క్రీడల్లో తీర్చిదిద్దిన హరి మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాండురంగనాథ్, సూర్యనారాయణరాజు, సురేష్, కేతా రాజశేఖర్, నారాయణవర్మ, శేషారెడ్డి, రఘురామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం చిట్వేలి హెల్ప్‌లైన్ సొసైటీ

చిట్వేలి, జులై 26 ప్రభాతవార్త

ఆపదలో ఉన్నవారికి మేమున్నాంటూ సహాయం అందిస్తుంది హెల్ప్‌లైన్ సొసైటి. వ్యవస్థాపక అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, బాధితులు గాడి ఇంతియాజ్‌లు మాట్లాడుతూ ఓబులవారిపల్లె మండలానికి చెందిన విష్ణు అనే యువకుడు విద్యుదాఘాతానికి గురై ఏలూరు సిఎంసి ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని తోటి స్వచ్ఛంద సేవకుల ద్వారా సమాచారం మంగళవారం తెలిసిందన్నారు. సిహెచ్ఎస్ సభ్యులకు, ఇతర గ్రూపులకు సదరు సమాచారాన్ని చేరవేయగా గంట వ్యవధిలోని పలువురు స్పందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారని అన్నారు. దాతలు ఇచ్చిన 72 వేల నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందించామని అన్నారు. గతంలో చిట్వేలి మండల పరిధిలోని తిమ్మయ్యగారిపల్లె, ఎం.రాచపల్లె, అనుంపల్లె తదితర చోట్ల వేర్వేరు ప్రమాదాలతో ఆపదలో ఉన్న కుటుంబ సభ్యులను సిహెచ్ఎస్ సంస్థ ద్వారా ఆదుకున్నామని వారు అన్నారు. సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ సహాయం చేయాలన్నవారికి చిట్వేలి హెల్ప్‌లైన్ సొసైటి ఒక చక్కటి మార్గమని అన్నారు. సేవాపరులు, దాతలు స్పందించి సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు.

కార్గిల్ యుద్ధంలో జవాన్ల త్యాగం మరువలేనిది

చిట్వేలి, జులై 26 ప్రభాతవార్త

1999 జులై 26న భారత సరిహద్దుల్లోకి చొరబడిన పాకిస్తాన్ సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన భారత జవాన్ల త్యాగం మరువలేనిదని చిట్వేలి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.పురుషోత్తంరెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలో 'కార్గిల్ విజయ్ దివస్'ను ఎన్‌సిసి ట్రూప్ కమాండర్ పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నతనం నుంచే దేశభక్తిని అలవరుచుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. పాకిస్తాన్ సైన్యంపై సాధించిన విజయానికి గుర్తుగా జులై 26న జరుపుకుంటామని విద్యార్థులకు ఎన్‌సిసి అధికారి రాజశేఖర్ అవగాహన కల్పించారు. ఎన్‌సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వానికి మాయని మచ్చ మణిపూర్ ఘటన

గ్లోబుల్ హ్యూమన్ రైట్స్

గోపవరం,జులై 26 ప్రభాతవార్త;

మానవత్వానికి మాయన మచ్చగా మణిపూర్‌లో జరుగుతున్న సంఘటనలు అని గ్లోబుల్ హ్యూమన్ రైట్స్ జాతీయ చైర్మన్ కాసల కోనయ్య,రాష్ట్ర చైర్మన్ సురేష్‌కుమార్, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బి,వి,గణేష్,మరియూ ఆ సంస్థకు సంబందించిన వారందరూ సంయుక్తంగా పేర్కొన్నారు.అనంతరం వారు బుదవారం మాట్లాడుతూ మణిపూర్‌లో మరో మారు ఆందోళనకారులు రెచ్చిపోవడం అత్యంత దారుణం అన్నారు.కొద్ది రోజుల క్రితం ఇద్దరు ఆడపిల్లలను నగ్నంగా ఊరేగించడం పట్ల ఆవేదనను వ్యక్తం చేసారు. గత కొంత కాలంగా మణిపూర్‌లో మైతేయ్, కుకి జాతుల మధ్య జరిగిన ఘర్షణలో ఇప్పటి వరకూ అదిక సంఖ్యలో మృతి చెందారన్నారు. మణిపూర్ ఘటనకు కారణమైన వారిని వెంటనే శిక్షంచాలని జి,హెచ్,ఆర్,ఏ,ఏ సభ్యులందరూ డిమాండు చేస్తూన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంస్థ రాష్ట్ర మీడియా చైర్మెన్ రఘురామ్,ఈసి మెంబర్ కృష్ణారెడ్డి,కార్మిక విభాగ ఏపి చైర్మెన్ ఓబిలేసు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీ పేరుతో దళిత రైతులకు అన్యాయం

గోపవరం,జులై 26 ప్రభాతవార

మండలంలోని మడకలవారిపల్లెకు సంబందించిన దళిత రైతుకు స్మార్ట్ సిటీ పేరుతో తీవ్ర అన్యాయం జరుగుతుందని అమరావతి దళిత బహుజన జెఏసి రాష్ట్ర అధ్యక్షులు పోతుల బాలకోటయ్య అన్నారు. బుదవారం బద్వేలు నెల్లూరు ప్రధాన రహదారికి సమీపాన జగనన్న స్మార్ట్ సిటి నిర్మాణానికి కేటాయించిన దళిత భూములను పరిశీలించారు. బాదితులను పరామర్శించారు. అనంతరం వారితో పలు రకాలైన విషయాలను చర్చించారు. 1972 లో వారికి కేటాయించిన భూములను బలవంతంగా లాక్కోవడం అన్యాయం అన్నారు.64 ఎకరాల వ్యవసాయ భూములను స్వాహా చేసారని ఆవేదనను వ్యక్తంచేసారు.కార్యక్రమంలో ఆ గ్రామ దళితులు తదితరులు పాల్గోన్నారు.

టిడిపి కార్యకర్తలకు అమావాస్య గ్రహణం పట్టినట్టే

సుండుపల్లి, జులై 26ప్రభాతవార్త:

మేడాబాబు టిడిపి పార్టీలోకి వెళినందుకు టిడిపి కార్యకర్తలకు అమావాస్య గ్రహణం పట్టినట్టేనని, ఇంకనైనా టిడిపి కార్యకర్తలు టి.సుండుపల్లి మండలం ప్రజలారా మేలుకోవాలని చిన్న గొళ్లపల్లి సర్పంచ్ జయచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. రాజంపేట నియోజకవర్గం టిడిపి శ్రేణులకు సూచనలు, మేము వైసిపి అధికారంలోకి తేవడానికి శాయశక్తుల మా జీవితాలను వైసిపికి దారపోస్తే 2019లో వైసిపి గూటికి చేరిన మేడా కుటుంబం నాయకులు, కార్యకర్తల సహాయం ఎమ్మెల్యేగా గెలిచి సొంత పార్టీ నాయకులను, కార్యకర్తలపై కేసులు బనాయించి చిత్రహింసలకు గురిచేసి అటు టిడిపి అధికారంలో ఉన్నప్పుడు, ఇటు వైసిపి అధికారంలో కార్యకర్తలను నార్వనాశనం చేసిందన్నారు. భూములను కబ్జాలను చేసి ఆక్రమించుకొని ప్లాట్ల రూపంలో వేసి వేల కోట్లను సంపాదించిన మేడా సోదరుడు చివరికి కరోనా విపత్కర పరిస్థితుల్లో కూడా గ్రామ స్థాయి నాయకులు నుండి మండల, జిల్లా స్థాయి నాయకుల దగ్గర చందాల రూపంలో వసూళ్లు చేసి కిరాతకుడు విజయశేఖర్ రెడ్డి అంటే నియోజకవర్గంలో ప్రజల మధ్య విబేధాలు సృష్టించి రాజకీయా లబ్ధి పొందాలనే ఆలోచన మంది కాదన్నారు.

ప్రభుత్వ హెచ్చరిక బోర్డు తొలగింపు

సిద్ధవటం, జులై 26, ప్రభాతవార్త:

విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణ జరుగుతున్నా రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారన్న విమర్శలు రోజు రోజుకు అధికమవు తున్నాయి. ఇందులో భాగంగానే ప్రభుత్వ భూమి ఆక్రమణ జరుగు తోందని సిద్ధవటం హెడ్ క్వార్టర్స్‌కు 5 కి.మీ లోపల ఉన్నదని స్థానికుల ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టరు కార్యాలయానికి రెఫరెన్స్ నెంబరును అప్పటి సిద్ధవటం తహసీల్దారు మహబూబ్ చాంద్ సిద్ధవటం మండలంలోని పెద్దపల్లి గ్రామ పొలం సర్వే నెంబరు 568/5 లో 1.05 ఎకరాలు విస్తీర్ణం ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి కావడంతో మళ్లీ ఆక్రమణలు జరగకుండా ఉండడానికి ప్రభుత్వ భూమిలో ఎవరైనా వ్యక్తులు ప్రవేశించినా లేదా ఎటువంటి పనులు చేపట్టిన చట్టరీత్యా శిక్షార్హులవుతారని ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డును తొలగించి ప్రభుత్వ భూమిలోకి ప్రవేశించి ఆక్రమణ జరుగుతున్న ఎటువంటి చట్టరీత్యా చర్యలు రెవెన్యూ అధికారులు తీసుకోకుండా ఉండడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం

మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి

రాయచోటి, జూలై 22

ప్రభాతవార్త :

రాయచోటి పట్టణం సుండుపల్లె రోడ్డు విస్తరణలో భాగంగా అధికారులు బాదితులకు ఎటువంటి నోటిసులు ఇవ్వకుండా దౌర్జన్యంగా నివాసాలు తొలగించడం చాల దారుణమన్నారు. మాజీ ఎమ్మెల్యే, ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రాయచోటి పట్టణం ఠాణా సర్కిల్ నుండి రింగ్ రోడ్డు వరకు రోడ్డు విస్తరణ లలో బాగంగా నివాసాలు కోల్పోయిన బాదిత కుటుంబాలను తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి రమేష్ కుమార్ రెడ్డి పరామర్శించడం జరిగింది. తమకు ఎటువంటి సమాచారం లేకుండా జేసిబి యంత్రాల సహాయంతో వారి నివాసాలను తొల

అంగన్‌వాడీల్లో ప్రీ స్కూల్ హాజరు తగ్గితే చర్యలు

ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ధనలక్ష్మి

మదనపల్లె, జులై 26 ప్రభాతవార్త :

అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ హాజరు తగ్గితే సంబంధిత అంగన్‌వాడీ కార్యకర్తలపై చర్యలు ఉంటాయని శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ధనలక్ష్మి తెలిపారు. బుధవారం మదనపల్లె ప్రాజెక్టు పరిధిలోని రూరల్ మండలం కోటా వారిపల్లె అంగన్‌వాడీ కేంద్రాన్ని పీడి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలోని గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వేయడం గురించి అడిగి తెలుసుకొన్నారు. అనిమియాతో ఉన్న గర్భ వతుల రిపోర్టులను పరిశీలించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రీ స్కూల్ కార్యక్రమాలపై రోజూ నిర్వహిస్తున్న యాక్టివిటి గురించి అంగన్‌వాడీ కార్యకర్త లను అడిగారు. రిజిష్టర్ తనిఖీ చేయగా ప్రీస్కూల్ హాజరు తక్కువుగా ఉన్నందున ఆమె కార్యకర్తలను మందలించారు. రిజిష్టర్లు సక్రమంగా రాయాలని సూచనలు ఇచ్చారు. నాడు-నేడు పనులుగురించి హెచ్‌ఎంలతో మాట్లాడి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుజాత, సూపర్‌వైజర్ చంద్రకళ,కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లె తహసీల్దారు, ఆర్‌ఐల సస్పెండ్

వీరపునాయునిపల్లె, జూలై 26, ప్రభాతవార్త ఃి

వీరపునాయునిపల్లె తహసీల్దారు రమేష్, ఆర్‌ఐ అజయ్‌కుమార్‌లను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఈ ఇరువురు భూముల ఆన్‌లైన్ వ్యవహా రంలో అవకతవకలకు పాల్పడినట్లు ఫిర్యాదులు అందడంతో విచారణ జరిపిన అధికారులు వీరిపై చర్యలు తీసుకున్నారు. అలాగే రెవెన్యూ కార్యాలయంలో ఉండాల్సిన మ్యుటేషన్ ఫైల్స్ కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో వాటిని తిరిగి ఉన్నతాధికారులకు అందజేయాలని తెలిపారు. ఈ అధికారి ఇటీవలే బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ చర్యతోనే సరిపెడతారా లేక కిందిస్థాయి అధికారులపైన చర్యలు తీసుకుంటారా అన్న విషయం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. సామాన్య రైతులు వెళ్తే పలుమార్లు కార్యాలయం చుటూ ట్టి తిప్పుకుంటూ పనులు చేయకుండా అధికారులు ఉండేవారు. ఇకనైనా ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కరాటేలో విజయభారతి స్కూల్ విద్యార్థుల ప్రతిభ

మదనపల్లెక్రైం, జులై 26 ప్రభాతవార్త:

పట్టణంలో జరిగిన ఆత్మరక్షణ పోటీ లలో విజయభారతి ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. బుధవారం విజయభారతి స్కూల్‌లో మెడల్స్ సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు విద్యార్థులను అభినందించారు. స్కూల్ విద్యార్థులు 11గోల్డ్‌మెడల్, 5 సిల్వర్ మెడల్, 6 బ్రాస్ట్ మెడల్స్ కైవసం చేసుకొన్నారని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను కరాటే మాస్టర్లు డాక్టర్ ఏఆర్.సురేష్, ఎం.మణిసాయిలు అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడతూ కరస్పాండెంట్ సేతు ఇచ్చిన ప్రోత్సాహం కరాటే మాస్టర్ సురేష్ ఇచ్చిన కోచింగ్ పతకాలు సాధించడానికి కారణమైందన్నారు.

అంగన్‌వాడీలో నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

రామసముద్రం, జులై 26 ప్రభాతవార్త

అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందిం చాలని సిడిపిఓ సుజాత అన్నారు. బుధవారం మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు సెక్టార్ సమావేశం సూపర్‌వైజర్ చంద్రకాతమ్మ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సుజాత మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు అంకితభావంతో పనిచేసి పిల్లలకు అందించే ఆహారంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. గర్భిణీలకు, చంటిపిల్లల తల్లులకు, బాలింతలకు పౌష్టికాహారా న్ని సకాలంలో అందివ్వాలన్నారు. గర్భిణీలు రక్తహీనత తగ్గకుండా చూసుకోవా లన్నారు. అనంతరం నాడునేడు పనులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమం లో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

విద్యార్థులు లేక మూతపడ్డ ప్రభుత్వ పాఠశాల

నిమ్మనపల్లె, జులై 26 ప్రభాతవార్త :

మండలంలోని అగ్రహారం పంచాయితీ పోలిరెడ్డిగారిపల్లె ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులు లేక మూత పడింది. ఈ పాఠశాలకు దాదాఉ నాలుగు గ్రామాల నుంచి పిల్లలు చదివించేందుకు వచ్చేవారు. గత ఏడాది ముగ్గురు విద్యార్థులు ఉండగా ఈ ఏడాది ఒక్కరు కూడా చేరకపోవడంతో ఇక్కడ పని చేస్తున్న టీచర్ మునేశ్వరమ్మను డిపిటేషన్‌పై నల్లంవారిపల్లెకు పంపారు. గత ఏడాది బండ్లపై పంచాయితీలోని బూమనగడ్డలో ఎంపిపి పాఠశాల మూత పడింది.

కులనిర్మూళన దినోత్సవంకు తరలిరండి

వీసీకే పార్టీ ప్రధానకార్యదర్శి పిటిఎం శివప్రసాద్

మదనపల్లె, జులై 26 ప్రభాతవార్త :

పొన్నూరులో ఈనెల 29 నిర్వహించే కులనిర్మూన దినోత్స వానికి రాష్ట్ర వ్యాప్తం గా ఉన్న అంబేద్కరిస్టులు స్వచ్ఛందంగా తరలిరావాలని వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం దళిత మహోద్యమ దళపతి కత్తి పద్మారావు జన్మదినాన్ని పురస్కరించుకొని పొన్నూర్‌లో ఈ కార్య క్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శివప్రసాద్ ఆధ్వర్యం లో కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముత్యాల మోహన్, బురుజు లక్ష్మినారాయణ, డాక్టర్ సి.చంద్రయ్య, రాయల్ సూర్య, శ్రీనివాసులు, నారాయణస్వామి, బాషా పాల్గొన్నారు.

మహిళ పారిశుద్ధ్య కార్మికులు చీరలు పంపిణీ

పీలేరు, జూలై 26 ప్రభాతవార్తఃి

పట్టణంలోని కీర్తిశేషులు సద్దల కష్ణయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సద్దల హేమ ప్రసాద్ (అమెరికా) అతని భార్య కవిత, కుమారుడు తనీష్ బుధ వారం ఉదయం ఆర్టీసీ బస్టాండులోని మహిళ పారిశుద్ధ్య కార్మికులు 15మందికి మరియు ఇందిరమ్మ కాలనీకి చెందిన 15 మందికి రూ.15వేలు విలువ చేసే చీరలను పీలేరు డిపో మేనేజరు బండ్లకుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా డిపో మేనేజరు మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో దాతలు కవిత, తనీస్, లక్ష్మీ దేవి, భాస్కర్, రాజేశ్వరి, శెట్టి సుబ్రమణ్యం, పుష్పలత, గీతిక, వర్షిని, బుక్ స్టాల్ రమణ, తదితరులు పాల్గొన్నారు.

కార్గిల్ విజయ్‌దివస్ సందర్భంగా చెట్లు నాటిన మాజీ సైనికులు, విద్యార్థులు

ప్రొద్దుటూరు అర్బన్, జూలై 26 ప్రభాతవార్త

1999వ సంవత్సరంలో జూలై 26న జరిగిన కార్గిల్ యుద్ధంలో విజయం సాధిం చిన సందర్భంగా నాటి విజయోత్సవాన్ని పుర స్కరించుకొని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో విజయోత్సవ సంబరాలు జరు పుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు స్వాతంత్ర సమరయో ధుల కుటుంబాలు, మాజీ సైనికులు కళాశాల ఆవరణంలో మొక్కలు నాటా రు. ఈ సమావేశానికి కాలేజీ విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎస్ఎస్ యూనిట్, కాలేజీ యాజమాన్యం, ముఖ్య అతిథులుగా హైకోర్టు సీనియర్ అడ్వకేట్ సురేష్ కుమార్, స్వాతంత్ర సమరయోధుడు బాల ఎల్లారెడ్డి, మాజీ సైనికో ద్యోగుల సంఘం అధ్యక్షుడు విశ్రాంత మేజర్ సుబేదార్ నేట్ల బాల వీరారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేట్ల బాలవీరా రెడ్డి మాట్లాడుతూ అందరికి కార్గిల్ యుధం గురించి, ఆర్మీ గురించి, మానవతా విలువలు, వ్యాయామం, ఆరోగ్యం గురించి విద్యార్థులకు సవివరముగా తెలియజేస్తూ మన దేశం పేరును ఉత్తమమైన స్థానంలో నిలబెడతామని ప్రతిజ్ఞ చేయించారు.

యోగివేమన ఎల్ఎల్బి సెమిష్టర్ ఫలితాలు విడుదల

వైవీయూ జులై 26, ప్రభాతవార్త

యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధ లా కళాశాలల విద్యార్థుల సెమిస్టర్ ఫలితాలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి వెంకటసుబ్బయ్య,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డితో కలసి బుధవారం తన చాంబరులో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ మాట్లాడుతూ ఈ ఏడాది ఏప్రిల్లో ఎల్.ఎల్.బి సెమిస్టర్ పరీక్షలు నిర్వహించామన్నారు. పరీక్షా ఫలితాలను విశ్లేషిస్తూ ... ఎల్ ఎల్ బి(మూడేళ్ల కోర్సు) 3వ సెమిస్టర్ లో 28.72 శాతం, ఐదో సెమిస్టర్‌లో 12.59 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణు లయ్యారని వివరించారు. ఎల్.ఎల్.బి (ఐదేళ్ల కోర్సు) మూడో సెమిస్టర్ లో 13.92 శాతం, ఐదో సెమిస్టర్‌లో 24.00 శాతం, ఏడో సెమిస్టర్ లో 10.26 శాతం, తొమ్మిదో సెమిస్టర్‌లో 04.03 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణు లయ్యారని వెల్లడించారు. పరీక్ష ఫలితాలను వెనువెంటనే అందజేసిన సీఈ విభాగాన్ని అభినందించారు. కార్యక్రమంలో సహాయ పరీక్ష నిర్వహణ అధికారు లు డా.ఆది నారాయణరెడ్డి డా. సుమిత్ర పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో మంచి దిగుబడులు

– లక్కిరెడ్డిపల్లె ఉద్యానశాఖాధికారిణి టి.నాగమణి

లక్కిరెడ్డిపల్లె, జులై 26, ప్రభాతవార్త:

ఉద్యాన సాగులో యాజమాన్య పద్ధతులు పాటించి సాగు చేసుకుంటే మంచి దిగుబడులు సాధించవచ్చునని లక్కిరెడ్డిపల్లె ఉద్యానశాఖ అధికారిని టి.నాగమణి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దిన్నెపాడు గ్రామంలో సాగు చేసిన పూలతోట పంటలతో పాటు కూరగాయలు, లేత మామిడి తోటలు, ముదురు మామిడి తోటల్లో పునరుద్ధరణ వంటి కార్యక్రమాలపై కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలతో కలిసి రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముదురు మామిడి తోటల్లో గాలి, వెలుతురు వచ్చే విధంగా కొమ్మలు కత్తిరింపులు చేపట్టి పచ్చిగా ఉన్న సమయంలోనే మిల్లర్‌తోకులు చేస్తే పచ్చి రొట్టె విధానం ద్వారా భూమికి సారవంతమైన ఎరువు అందుతుందన్నారు. మామిడి చెట్లు కింది భాగంలో కత్తిరింపులు చేపట్టకుండా పై భాగంలోని కొమ్మలనఉ కత్తిరింపు చేపడితే గాలి, వెలుతురు పుష్కలంగా చెట్టుకు చేరుతుందన్నారు. అనంతరం శాస్త్రవేత్త బాల హుసేన్ మాట్లాడుతూ పూల తోటలు, కూరగాయల సాగులో నాణ్యత పెంచే యాజమాన్య పద్ధతులు పాటిం చడంతో పాటు కూరగాయలను ఆశించే పురుగులు, తెగుళ్ల నివారణకు సరైన సమయంలో మందులు పిచికారి చేస్తే పంట దిగుబడి పెంచుకోవచ్చన్నారు. కె.వి. కె.శాస్త్రవేత్త శ్రీనివాసులు మాట్లాడుతూ ఉద్యానశాఖలో నీటి ఎద్దడి సమ యంలో రైతులు పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు ఆయన క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో వాటర్ షెడ్ చైర్మన్ సుబ్బరాజు, ఉప సర్పంచ్ రఫీక్, రైతు భరోసా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సంక్షేమమే బాధ్యత

కురవంక సర్పంచ్ చలపతి

మదనపల్లె, జులై 26 ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీ కార్మికుల సంక్షేమం తమ భాద్యతా అంటూ కుర వంక సర్పంచ్ పసుపులేటి చలపతి తెలి పారు. బుధవారం గ్రామ సచివాలయంలో డిఎల్‌పిఓ నాగరాజుతో కలసి సర్పంచ్ 15మంది కార్మికులకు యూనిఫామ్, తలనూనె, చేతి గ్లౌజులు, సబ్బులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఈ వస్తువులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుగా ఉంటుంద న్నారు. ప్రభుత్వ పథకాలను కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ బాబామస్తాన్, సిబ్బంది పాల్గొన్నారు.

చలో విజయవాడను జయప్రదం చేయండి

జిల్లా ప్రధానకార్యదర్శి సురేష్‌కుమార్

మదనపల్లె, జులై 26 ప్రభాతవార్త :

మున్సిపల్ కార్మికుల సమస్యల పరి ష్కారం కోసం చలో విజయవాడను జయ ప్రదం చేయాలని ఏఐటియుసి నాయకు లు, మున్సిపల్ వర్కర్స్‌యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్‌కాస్‌లో విలీనం చేసిన కాంట్రాక్టర్లు, అవుట్‌సోర్సింగ్ కార్మికు లను రెగ్యులర్ చేయాలన్నారు. కార్మికులకు పనిముట్ల కొరత తీర్చాలన్నారు. అనంతరం యూనియన్ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ మున్సిపాలిటిలో పనిచేస్తున్న కార్మికులకు పనిముట్ల కొరత కారణంగా ఇబ్బందులు పడుతున్నా రన్నారు. పెరుగుతున్న ధరల అనుగుణంగా కనీస వేతనం రూ.20వేలకు పెంచి భద్రత కల్పించాలన్నారు. ఆగస్టు 9న చలో విజయవాడ కార్యక్రమానికి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వృద్వీరాజ్, వాసు, మధు, భాగ్యమ్మ, నరసింహులు, నాగరాజు, ఉమ పాల్గొన్నారు.

మిట్స్‌లో కార్గిల్ విజయ్ దివస్

కురబలకోట, జులై 26 ప్రభాతవార్త :

అంగళ్ళు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌సిసి విద్యా ర్థులు కార్గిల్ విజయ్‌దివస్ వార్షికోత్స వా న్ని బుధవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.కమాల్‌బాషా మాట్లాడుతూ భారత్, పాకిస్థాన్‌ల మధ్య జరిగిన యుద్ధంలో పాక్ ఆక్రమించుకొన్న టైగర్‌హిల్స్ ను భారత్ తిరిగి స్వాధీనం పరుచుకొందని భారతదేశ ఔనత్యాన్ని, దేశం కీర్తి పతా కాన్ని ఎగురవేసి ప్రపంచ దేశాలకు భారత్ సత్తాను మన సైన్యం తెలియ జేసిం దన్నారు. కార్గిల్‌లో వీరమరణం పొందిన భారత సైన్యానికి శిరస్సు వంచి నమ స్కరించారు. ప్రాణాలను సైతం క్యాప్టిల్ విక్రమ్‌పాత్ర పణంగా పెట్టి విజ యం సాధించారు. ఈ సందర్భంగా యుద్ధవీరులను స్మరించుకొన్నారు. కార్య క్రమం లో ఎన్‌సిసి అధికారి డాక్టర్‌ఎన్.నవీన్‌కుమార్, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

ఒంగోలు జయహో బిసి సభకు తరలిరండి

కురబలకోట, జులై 26 ప్రభాతవార్త:

ఒంగోలులో గురువారం నిర్వహించే చలో ఒంగోలు జయహో బిసిసభను విజయవంతం చేయాలని రాజంపేట పార్లమెంటరీ బిసిసెల్ అధ్య క్షులు సురేంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. ఆయన బుధవారం అంగళ్ళులోని టిడిపి కార్యాలయం లోని మాట్లాడుతూ ఒంగొలులో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ బిసి లతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమానికి బిసి సెల్ కమిటీ సభ్యులు సాధికారిక కమిటీ సభ్యులు, పార్లమెంటు నియోజకవర్గ కమిటీ సభ్యులు, సాధికార కమిటీ కన్వీనర్లు, బిసిసెల్ నియోజకవర్గ అధ్యక్షులు, వివిధ హోదాల్లోని బిసి కమిటిమెంబర్లుహాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా పీర్ల ఊరేగింపు - అగ్నిగుండ ప్రవేశం

కేవి.పల్లె, జూలై 26 ప్రభాతవార్తఃి

మండలంలోని గర్నిమిట్టలో మొహరం పండుగ సందర్భంగా ఏడవ రోజున హిందూ ముస్లీంలు కలిసి పీర్లను భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేసి గర్నిమిట్ట గ్రామంలో ఊరేగింపు చేశారు. ఈకార్యక్రమాన్ని తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు కమిటీ సభ్యు లు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సభ్యులు రామ మోహన్, ఆంజి, బాదుల్లా, వెంకటరామయ్య, రామకష్ణ, పీరయ్య పాల్గొన్నారు.

బిఎడ్‌పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన విసి

వైవీయూ జులై 26, ప్రభాతవార్త

యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకుల పతి ఆచార్య చింతా సుధాకర్ బీఈడీ పరీక్ష కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం ఆయన కడప నగరంలోని నిర్మ ల బీఈడీ కళాశాల, భారత్ బీడీ కళాశాల కేంద్రాలను చూశారు. విద్యా ర్థుల హాల్ టికెట్లను, కళాశాల పరిసరాలను, వసతులను పరిశీ లించారు. పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. విద్యార్థు లకు పరీక్షలు రాసే సందర్భంలో అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్లతో మాట్లాడారు.

గ్రంథాలయాన్ని ప్రారంభించిన నేతలు

వీరబల్లి జులై 26, ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల వీరబల్లిలో పనిచేసే ఆంగ్ల ఉపాధ్యా యుడు డివి సత్యకుమార్ రూ.40 వేలు తన సొంత నిధులు వెచ్చించి సుందరీక రించిన గ్రంథాలయ భవనాన్ని రాజంపేట నియోజకవర్గ వైసీపి నేత గాలివీటి విజయసాగర్ రెడ్డి, జెడ్పీటీసీ శివరామ, వైసీపీ సీనియర్ నేత గాలివీటి. ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయసాగర్ రెడ్డి (మదనెడ్డి) మాట్లాడుతూ గ్రంథాల యాలు జ్ఞాన సమాజ నిర్మాణానికి పునా దులని పాఠ శాల గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కవిద్యార్థి వినియోగించు కోవాలని ఆయా గ్రంథాలలో ఉన్న కథల్ని వ్యాసాలను చదివి ఆయా రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలను అవగా హన చేసుకోవాలని తద్వారా మంచి సమాజ నిర్మాణా నికి దోహదపడాలని విద్యార్థులకు సూచించారు.సొంత నిధులతో పాఠశాల గ్రంథాలయాన్ని అభి వృద్ధి పరిచిన ఉపాధ్యాయుడు సత్యకుమార్‌ను సహక రించిన ప్రధానోపా ధ్యాయురాలు గంగాదేవిని అభినందించారు ఈ సందర్భం గా ప్రధానోపాధ్యా యులు పాఠశాల అవసరాల కోసం అడిగిన వివిధ పనులకు సంబంధించిన అంశాలను అనగా వంట గది నిర్మాణం, పాఠశాల గేటు నుంచి తరగతి గదుల వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం, ఎంపీ మిథున్ రెడ్డి నిధుల నుండి మంజూరు చేయిస్తామని త్వరలోనే పనులు మొదలు పెడతామని హామీ ఇచ్చారు. వంట చేయడానికి కావలసిన గ్రైండర్ తదితరాలను ఒక పది రోజుల్లో తీసిస్తామని జడ్పీటీసీ సభ్యులు శివరామ తెలిపారు. ఆర్వోప్లాంట్ మోటార్ ను ఈరోజే రిపేర్ చేయిస్తామని గాలివీటి ధర్మారెడ్డి గారు హామీ ఇచ్చారు. ఆటమైదానంలో వాన నీరు బయటకు వెళ్ళుటకు బయట ఉన్న డ్రైనేజి కాలువను పునరు ద్ధరించి శుద్ధి చేస్తామన్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది నేతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు నాగిరెడ్డి ,సంజీవరెడ్డి , హరినాథ్ రెడ్డి ఇతర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

అసత్యాలతో ప్రజలను మభ్యపెడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు జులై 26, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు అభివృద్ధిపై అవాస్తవా లతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేయడం విడ్డూరంగా ఉందని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. బుధవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికార పార్టీ ఎమ్మెల్యే గా ఉండి 3330 కోట్లు అభివృద్ధి జరిగిందని ప్రజలకు అవాస్తవాలు ప్రచారం చేయడం సబబు కాదని, వేయి కోట్లు ఇళ్ళ నిర్మాణానికి కేటాయించామని చెప్పగా ఒక్కరికీ ఇంటి తాళాలు ఇవ్వకపోగా వేయి కోట్లు స్వాహా చేసారేమోనని ఎద్దేవా చేశారు. అభివృద్ధి ప్రొద్దుటూరులో జరిగింది వాస్తవమే కానీ నీవు నీ బావమరిది మాత్రమే అభివృద్ధి చెందారని ఏద్దేవా చేశారు. వేయి కొట్లు ఉంటే వరదను కామనూరు కు పరిమితం చేస్తాను అన్న ఎమ్మెల్యే వ్యాఖ్యలను ప్రవీణ్ తప్పు పట్టారు. కార్యకర్తలు అంటే ఎమ్మెల్యేకి విలువ లేదని అర్థమవుతుం దన్నారు. కేంద్రం జల్ జీవన్ క్రింద ఒక్కరూ ఒక కొలాయి కనెక్షన్ తీసుకో లేదని వెల్లడించగా, స్టీల్ ప్లాంట్ పెట్టటానికి కడప అణువు కాదని కేంద్ర మంత్రి ప్రకటించగా పై వ్యాఖ్యలకు ఎమ్మెల్యే ఎందుకు స్పందించరు అని ప్రశ్నించారు. ప్రొద్దుటూరులో ఒక్క పరిశ్రమ అభివృద్ధి చెందక పోగా, సమస్య లు ఎక్కువయ్యాయని కంటికి కనపడని అభివృద్ధి ప్రజలకు ఎమ్మెల్యే చూపే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాజన్న భోజనం ప్రారంభానికి ఎంపీ అవినాష్ రెడ్డి రాకపోవటం బీటలు వారుతున్న నీ కోటకు నిదర్శనం అని పేర్కొన్నారు. తాళ్ళమాపురం భూముల్లో కల్వరి టెంపుల్ నిర్మాణం ప్రారం భించగా ప్రొద్దుటూరు ఫౌస్టర్స్ ని వారి సమస్య ఏమిటని ఎమ్మెల్యే ఒక్క మాట కూడా అడుగక పోవడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. పేద ప్రజల భూములు లాక్కొని చర్చి నిర్మాణం చేస్తున్నారు, ఇది ఎంతవరకు సమం జసమని ఇకపై టిడిపి నాయకులను తప్పుగా మాట్లాడటం సమంజసం కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా, మాజీ కౌన్సిలర్ పాణ్యం సుబ్బరాయుడు, బాబుల్ రెడ్డి, మస్తాన్ వలీ తదితరులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు విజయవంతం చేయాలి

– జిల్లా వ్యవసాయాధికారి చంద్రా నాయక్

కలికిరి, జులై 26, ప్రభాతవార్త:

ఖరీఫ్-2023-24 సీజన్‌లో చేపట్టే ఈ పంట నమోదు కార్యక్రమాన్ని ఆర్‌బీకే సిబ్బంది విజయవంతం చేయాలని అన్నమయ్య జిల్లా వ్యవసాయాధికారి బి.చంద్రానాయక్ పేర్కొన్నారు. కలికిరిలో బుధవారం ఖరీఫ్ 2023-24 ఈ పంట నమోదు కార్యక్రమం మదనపల్లె డివిజన్ స్థాయిలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్‌లో రైతు సాగు చేసిన పంట వివరాలను ప్రతి రైతు ఈ పంట నమోదు చేసి వాటికి సంబంధించిన భౌతిక రసీదులను రైతులకు అందజేయాలని ఆర్‌బీకే సిబ్బందిని ఆదేశించారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రస్తుతం అమలవుతున్న పథకాలపై సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌వో రవిచాగ్రబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, సభ్యులు బోదేశావల్లీ, వాల్మీకిపురం ఏడీఏ కె.వాణిశ్రీ, పీలేరు ఏడీఏ రమణ రావు, కలికిరి మండలం వ్యవసాయాధికారిణి జి.ఆర్.మమతారెడ్డి, వాల్మీకి పురం మండలం వ్యవసాయాధికారిణి హేమలత, అలాగే కె.వి.పల్లి, గుర్రంకొండ పెద్ద మండెం, పీలేరు, కలకడ మండలాల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

ఎమ్మెల్యే చింతల

కలికిరి, జులై 26, ప్రభాతవార్త:

ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి ని పరిష్కరించేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మహల్ పంచా యతీలో రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ డా.ఇక్బాల్ అహ్మద్‌ఖాన్‌తో కలిసి ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయా అనే విషయంపై నేరుగా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు తమకు అందుతున్నాయని ప్రజలు ఎంతో సంతోషంగా ఎమ్మెల్యేకి వివరించడం జరిగింది. అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించి కరపత్రాలను ఎమ్మెల్యే రాష్ట్ర మైనార్టీ కమిషన్ ఛైర్మన్ డా.ఇక్బాల్ అహ్మద్‌ఖాన్‌లు ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో కలికిరి మండలం ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, కలికిరి మండలం జడ్పీటీసీ కాకర్ల పద్మజా లోకవర్ధన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ ఛైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, వైసీపీ మైనార్టీ నాయకులు రియాజ్ అహ్మద్, ఎంపీడీవో గంగయ్య, తహసీల్దార్ భాగ్యలత, ఎస్సై ఎస్.కె.రహీ ముల్లా, ఏపీవో సుజాత, వెలుగు సీసీ జి.ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి గోవర్ధన్, వీఆర్వో దొరస్వామి, కలికిరి పంచాయతీ వ

టీడీపీ నుంచి వైసీపీలోకి 20 కుటుంబాలు చేరిక

పెండ్లిమర్రి, జులై 26, ప్రభాతవార్త:

కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండలం వెల్లటూరులో బుధవారం పలువురు టీడీపీ నుంచి వైసీపీలోకి సాంబశివారెడ్డి, శ్రీనివాసులరెడ్డిల సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా నితీష్‌రెడ్డి, దినేష్‌రెడ్డి, చెండ్రాయుడు, మల్లయ్య, సుబ్బరాయుడు తదితర 20 కుటుంబాల సభ్యులకు కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పార్టీ కండువా వేసి వారిని ఆహ్వానించారు. అనంతరం ఆయన పలువురు పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

సూక్ష్మఆహార శుద్ధిపరిశ్రమల క్రమబద్ధీకరణ పథకంపై అవగాహన

పీలేరు, జూలై 26 ప్రభాతవార్తః

ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధిపరిశ్రమల క్రమబద్ధీకరణ పథకంపై స్థానిక సీఎల్‌ఆర్‌సీ భవనంలో మదనపల్లె తంబళ్లపల్లె ములకలచెరువు ఆర్‌బీకే సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి రవిచంద్రబాబు మాట్లాడుతూ మహిళలకు ఆర్థికంగా స్థిరపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో వారికి ఉన్న పరిజ్ఞానాన్ని జోడించి వ్యాపారాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు సంకల్పించిం దని తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండినమహిళలు, పురుషులు ఎవరైనా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో తమ పరిశ్రమ యొక్క అభివృద్ధికి , నూతన పరిశ్రమ స్థాపనకు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సమాజంలో ఫుడ్ ప్రాసెసింగ్‌కు డిమాండు ఎక్కువగా ఉందన్నారు. వ్యాపారాభివృద్ధికి కావలసిన పరికరాల కొనుగోలుకు అయ్యే ఖర్చులో 10 శాత మాత్రమే లభించాలని పెట్టుబడిగా ప్రభుత్వం 35 శాతం రైతు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. పిండి పదార్థాలు, పప్పులు, ఆయిల్ తదితర ఉత్పత్తులు తయారుచేసుకునేందుకు తగిన మూలధనాన్ని రుణం రూపంలో సబ్సిడీ రూపంలో ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈసందర్భంగా వ్యవసాయ సలహామండలి అధ్యక్షులు సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రతి మహిళ సంఘం సబ్యులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరా రు.కార్య క్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు బోదేషావలి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు నాగరాజు, ఉద్యానఅధికారి రవిచంద్రబాబు, డీపీఎం, ఏపీఎం, మారుతి, మహేష్, గోవర్దన్

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే కడపకు ఉక్కు ఫ్యాక్టరీ

వేంపల్లె, జూలై 26, ప్రభాతవార్త ః

కడప జిల్లాలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో సమీకృత ఉక్కు కర్మాగారం నిర్మాణానికి కావల్సిన అన్ని హంగులు ఉన్నాయని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ చింతకొమ్మదిన్నె మండలం కొప్పర్తి గ్రామ పరిధిలో, జమ్మలమడుగు మండలంలో పి.బొమ్మేపల్లె, తదితర గ్రామాల పరిధిలో, మైలవరం మండలంలో ఎం.కంబాలదిన్నె గ్రామ పరిధిలో స్టీల్ ప్లాంటు నిర్మాణానికి కావల్సిన భూమి ఉందన్నారు. సోమశిల, గండికోట, బి.మఠం రిజర్వాయర్ల ద్వారా కావల్సినంత నీటి సదుపాయం ఉంది. విద్యుత్ సరఫరాకు సంబంధించి ఆర్‌టిపిపి ఉంది. రోడ్డు, రైలు, విమాన, జలరవాణా సౌకర్యం ఉందన్నారు. ఎర్రగుంట్ల, కమలాపురం, మండలాల్లో కావల్సినంత సున్నపురాయి ఉంది. పెండ్లిమర్రి, వేముల, మండలాల్లో డోలమైట్ ఉందన్నారు. కడప, అనంతపురం, ప్రకాశం, బళ్లారి జిల్లాలో మాగ్నటైట్ ఉందన్నారు. ఏపీ పునర్‌వ్యవస్థీకరణ చట్టం, షెడ్యూల్ 13 ప్రకారం కేంద్ర ప్రభుత్వం కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీలు ప్లాంటు నిర్మించాల్సి ఉందన్నారు. తొమ్మిదిన్నర ఏళ్లు గడిచినా అతీగతీ లేదన్నారు. కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీలు ప్లాంటు నిర్మించబడాలన్నా, విభజన చట్టంలోని అంశాలు అమలు కావాలన్నా అటు బీజేపీని, ఇటు వైకాపాను ఓడించి కాంగ్రెస్ అధికారంలోకి రావాలని తులసిరెడ్డి అన్నారు.

ఉద్యాన పంటలపై సమీక్ష

రైల్వేకోడూరు రూరల్, జులై 26 ప్రభాతవార్త

ఉద్యాన పంటలపై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సైంటిస్టు శ్రీధర్ మాట్లాడుతూ ఉద్యాన పరిశోధన కేంద్రం అనంతరాజుపేటలో మామిడి, అరటి, బొప్పాయ పంటల్లో మెలుకువలు, కత్తిరింపులు, బొప్పాయలో చీడపీడలు, అరటిలో తెగుళ్లు, యాజమాన్య పద్ధతులను పాటించాలని వారు తెలిపారు. ముఖ్యంగా అనంతరాజుపేట పరిశోధన కేంద్రంలో సంబంధిత రైతులు ఏవైనా సమస్యలు ఉంటే సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు వ్యవసాయాధికారి సుధాకర్, ఉద్యానశాఖ అధికారి భాస్కర్, ఆత్మా డిసిఎం సుబ్రమణ్యం, ఆర్‌బికె సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పీర్ల పండుగ ఉత్సవానికి సుగవాసి ప్రసాద్‌బాబుకు ఆహ్వానం

చిన్నమండెం, జులై 26ప్రభాతవార్త:

చిన్నమండెం టౌన్‌లో శుక్ర, శనివారం జరుగు శ్రీ హజరత్ గంధపు పీరువారిపీర్ల పండుగ కార్యక్రమాన్ని ఈ సంవత్సరం నిర్వహిస్తున్న నా వ్రజి ఏజాస్ అలిఖాన్, కమిటీ సభ్యులు, మాజీ టిటిడి పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబును తన కార్యాలయంలో బుధవారం కలిసి పీర్ల పండుగ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మయాన ఇర్షాద్ ఖాన్, సుగవాసి శ్రీనివాసులు, గౌస్ సాబ్, సాదక్ అలిఖాన్, బడిశెట్టి, రవి, బాబ్జీ, అలిఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు

వేంపల్లె, జూలై 26, ప్రభాతవార్త ః

ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్.కె.వ్యాలీ ట్రిపుల్‌ఐటీ ఎన్ఎస్ఎస్ యూనిట్8 ప్రోగ్రాం అధికారి రామసుబ్బయ్య ఆధ్వర్యంలో మేరా మిట్టి, మేరా దేశ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కుమ్మరాంపల్లె మండల పరిషత్ పాఠశాల, గ్రామ సచివాలయ ప్రాంగణంలో సర్పంచి మునేష్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మొక్కలు నాటి నీటిపోశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ కార్గిల్ విజయ్ దివస్ ప్రాముఖ్యతను, భారత సైనికుల ప్రాణ త్యాగాలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకుని బుధవారం ఆర్.కె.వ్యాలీ ట్రిపుల్‌ఐటీ ఎన్ఎస్ఎస్ యూనిట్6 ప్రోగ్రాం అధికారిణి కె.అనూషీరాజ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, గ్రామ సచివాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి మాట్లాడుతూ కార్గిల్ విజయ్ దివస్, కార్గిల్ సూపర్‌హీరోలను సత్కరిస్తుందని, వారి ప్రాణ త్యాగాలను స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చలపతి, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

తెదేపా భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం

పులివెందుల, జూలై 26, ప్రభాతవార్త ః

పులివెందులలో తెదేపా భవిష్యత్తు కార్యాచరణపై రాష్ట్ర కేంద్ర కార్యాలయం నియమించిన నియోజకవర్గ పరిశీలకుడు బుగ్గయ్యచౌదరి దిశానిర్దేశం చేశారు. పులివెందుల మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లెలో పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి స్వగృహంలో తెదేపా మండల కన్వీనర్లు, క్లస్టరు ఇన్‌ఛార్జిలకు ముఖ్య నాయకులకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పరిశీలకుడు బుగ్గయ్యచౌదరి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఓటరు పరిశీలన, నూతన ఓట్ల నమోదు కార్యక్రమంపై నియోజకవర్గ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. పులివెందుల పట్టణ అధ్యక్షులు అనా న్నరెడ్డి ప్రసాద్, తొండూరు మండల కన్వీనరు శివమోహన్‌రెడ్డి, లింగాల మండల కన్వీనరు విశ్వనాథరెడ్డి, పులివెందుల మండల కన్వీనరు లక్ష్మినారాయణరెడ్డి, సీనియర్ నాయకులు తూగుట్ల సిద్దారెడ్డి, సీనియర్ నాయకులు మద్దూరు వెంకటరామిరెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ సెక్రెటరీలు రామక్రిష్ణారెడ్డి, గజేంద్రనాథరెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ తూగుట్ల మధుసూధన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కంచిరెడ్డి, పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్‌కుమార్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి నాగేశ్వర్‌రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాలుడు, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి శివ, యూనిట్ సభ్యులు అన్నారెడ్డి విశ్వనాథరెడ్డి, సీనియర్ నాయకులు ఉన్నతి క్రిష్ణారెడ్డి, బాబా, నల్లపురెడ్డిపల్లె నాయకులు జయరామిరెడ్డి, పులివెందుల ఐటీడీపీ ఇన్‌ఛార్జి మస్తాన్, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి చిన్నా, నియోజకవర్గ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి రఘు, షరీఫ్, పట్టణ బీసీసెల్ రామాంజులు,

ఇమామ్ ఖాసీం పీర్ల మెరవణి

చిన్నమండెం, జులై 26ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని పీర్లమాన్‌లో కొలువైన ఇమామ్ ఖాసీం పీర్లను బుధవారం పురవీధులలో ఊరేగించారు. మొహరం ఉత్సవాల్లో భాగంగా పీర్లను వివిధ వేషధారణల మధ్య పాత స్టేట్ బ్యాంకు, సంత బజారు వరకు అంగరంగ వైభవంగా ఊరేగించారు. తిరిగి పీర్లమకాన్‌లో కొలువు తీర్చారు. రాత్రి హుస్సేని ఆలం పిరును గంధం మెరవని తీసి అగ్నిగుండాలను కాల్చారు. కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

నేడు ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ఓరియంటేషన్ ప్రోగ్రాం

– కరస్పాండెంట్ కేపివి.సుబ్బయ్య

రాయచోటి, జులై 26, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ కెపివి సుబ్బయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట స్పెషల్ జ్యుడీషియల్ రెండవ కోర్టు మెజిస్ట్రేట్ పసుపులేటి శివశంకర్ హాజరవుతున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా కేపివి సుబ్బయ్య మాట్లాడుతూ గత 23 సంవత్సరాల నుండి వెనుకబడిన రాయచోటి పరిసర ప్రాంత విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి లాభాపేక్ష లేకుండా,సాంకేతిక విద్యను అందిస్తూ ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించిన ఘనత శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల సొంతమని అభిప్రాయపడ్డారు. శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల పూర్వపు విద్యార్థులు బ్యాంకింగ్, సాఫ్ట్‌వేర్, ఇస్రో ,వ్యాపార ,అఖిల భారత స్థాయి, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని వివరించారు. గత 23 సంవత్సరాల నుండి కళాశాలను ఆదరించిన విద్యార్థిని విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తూ, ఈ విద్యా సంవత్సరం నుండి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నందు అదనంగా 30 సీట్లు అందుబాటులోకి వచ్చాయని తెలియజేశారు. కళాశాలలో ర్యాగింగ్ రహిత , క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తూ ,అర్హులైన విద్యార్థినీ విద్యార్థులకు 100% ఉద్యోగ భరోసా కల్పిస్తున్నామని, విద్యార్థినీ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పిస్తూ రాయచోటి నియోజకవర్గ వివిధ మండలాల నుండి బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నామని తెలియజేశారు.

ప్రత్యేక ప్రార్థనల్లో అమీర్‌బాబు

కడప వైద్యవిభాగం, జులై 26, ప్రభాతవార్త:

కడప నగరంలోని రైల్వేగేటు వద్ద ఉన్న భాకరాపేటలోని మొహరం పండగ శుభ సందర్భంగా రెహమాన్ ఆహ్వానం మేరకు బుధవారం తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, కడప నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్ 38, 39 డివిజన్ ఇన్‌ఛార్జులు ఆదిల్, ఆరీఫ్, షేక్ బాషా,రాయల్ కరీములా పాల్గొన్నారు.

రామాలమ్మ క్షేత్రంలో ప్రత్యేక శత చండీయాగం

తరలివచ్చిన భక్తులు

రైల్వేకోడూరు రూరల్, జులై 26 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట పంచాయతి వెంగమరాజుపోడులోని రామాలమ్మ క్షేత్రం నందు శతరుద్ర, పురస్సర శత చండీయాగాన్ని టిటిడి వారి ఆధ్వర్యంలో ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం వైసిపికి చెందిన హేమనవర్మ, మార్కెట్‌కమిటి చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, చియ్యవరం సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, విపిఆర్‌కండ్రిక సొసైటి చైర్మన్ సుదర్శన్‌రాజు, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు అద్దెపల్లె వెంకటరామరాజులు పాల్గొని భక్తులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఇందులో శత చండీయాగం నిర్వహించి ప్రత్యేక పూజలను నిర్వహించారు అదేవిధంగా రామాలమ్మ క్షేత్రం నందు భక్తులకు చక్కటి ఏర్పాట్లను నిర్వహించారు. అదేవిధంగా పాల్గొన్న భక్తులకు అమ్మఆరి ఆశీర్వాదం, హోమ సంబంధిత పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోడూరు, చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు.

ప్రభుత్వం ఇచ్చే పథకాలను వివరించండి

తిరిగి బడిలో చేర్పించండి

పుల్లంపేట, జులై 26 ప్రభాతవార్త

పిల్లల కోసం ప్రభుత్వం ఇచ్చే పథకాలను గురించి వివరించి బడిమానేసిన పిల్లలను తిరిగి బడిలో చేర్పించాలని పుల్లంపేట మండల ఎండిఒ రఘురాం అన్నారు. బుధవారం స్థానిక ఎస్‌బివిడి సభ హైస్కూల్, జూనియర్ కాలేజిలో వారు మాట్లాడుతూ గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో మీద ప్రిన్సిపల్ బాలాజి, హైస్కూల్ హెచ్‌ఎం మురళీరెడ్డితో విడివిడిగా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్‌తో పదో తరగతి పూర్తయి మీ కళాశాలలో చేరి ఉన్న విద్యార్థులందరిని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మురళీతో మాట్లాడుతూ బడిబయట పిల్లలు లేకుండా మీదగ్గర నుండి వేరే పాఠశాలకు వెళ్లిన పిల్లలను ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ చేయాలని, అలా కాకుండా డ్రాపౌట్స్ చేయకూడదని వివరించారు. ఇంకా పలు విషయాలపై వారు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో పుల్లంపేట సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ అనిల్‌కుమార్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

లక్కిరెడ్డిపల్లె, జులై 26, ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని శ్రీ వెంకటేశ్వర ఎయిడెడ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. కార్గిల్ విద్య దినోత్సవం సందర్భంగా బుధవారం జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మొదటి కార్గిల్ యుద్ధంలో ప్రాణాలు అర్పించిన అమర జవాన్లకు నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల ప్రాంగణమంతా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టి కార్గిల్ అమరవీరుల జ్ఞాపకార్థం విద్యార్థులందరూ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కృష్ణా రెడ్డి, కల్యాణి, అనూష, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలానుగుణంగా విషయ పరిజ్ఞానాన్ని నవీకరించుకోవాలి

గాలివీడు, జులై 26ప్రభాతవార్త:

ఉపాధ్యాయులు కాలానుగుణంగా ఎప్పటికప్పుడు తమ విషయ పరిజ్ఞానాన్ని నవీకరించుకోవాలని గాలివీడు ఎంఈఓ-1 పిల్లి నాగరాజు పేర్కొన్నారు.బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న ఆయన ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా ఉండాలన్నారు.అనంతరం ఎంఈఓ-2 శ్రీనివాసులు మాట్లాడుతూ కాంప్లెక్స్ సమావేశాలు ప్రతినెలా నిర్వహిస్తూ పాఠశాలల్లో విద్యార్థుల ప్రగతికి దోహదపడాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు వర్క్ షాప్ లో పాల్గొని తన మేధస్సుకు పదును పెంచాలని, విద్యార్థుల్లో కనీస అభ్యసన సమస్యలు తప్పనిసరిగా రావాలని అభిలాషించారు.ఈకార్యక్రమంలో మండలంలోని అన్ని ఉన్నత పాటశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు హాజరయ్యారు.ఆర్పీలుగా ఉపేంద్ర కుమార్,రామేశ్వర్, సి.రమణలు వ్యవహరించారు.

ఐలరాజుపల్లి కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల

ఓబులవారిపల్లె, జులై 26, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లి మండలం ఐలరాజుపల్లి, చిన్నఓరంపాడు గ్రామాల్లో బుధవారం గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయ గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని వాలంటరీ వ్యవస్థ పనితీరు, హౌసింగ్ అధికారుల పనితీరును, రెవెన్యూ అధికారుల పనితీరును తెలుసుకొని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి అధికారులు, ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం కమ్మపల్లి జ్ఞానంపల్లి తదితర గ్రామాల్లో పర్యటించారు. కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి, వైసీపీ నాయకులు సుధాకర్, ముక్కా రమేష్‌రెడ్డి రాజు, బాలరెడ్డి ఎంపీటీసీ దుర్గాప్రసాద్, కొప్పుల శేఖర్, దుర్గారెడ్డి, తహసీల్దార్ పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిట్వేలిలో రెండు చోట్ల దొంగతనాలు

చిట్వేలి, జులై 26 ప్రభాతవార్త

చిట్వేలి కొత్తబస్టాండులో రెండు దుకాణాల్లో దొంగతనాలు జరిగిన సంఘటన మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకొంది. బుధవారం ఎస్ఐ సుభాష్‌చంద్రబోస్ తెలిపిన వివరాల ప్రకారం గత రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కొత్తబస్టాండు సమీపంలో ఉన్న బుంగటావుల చంద్రబాబు దుకాణంలో ఇనుపరాడ్ తాళం పగులగొట్టి 4 వేలు నగదును, పక్కనే ఉన్న ఇంటూరు సురేష్‌బాబు దుకాణంలో గడ్డపారతో షట్టర్‌ను పైకి లేపి రూ.8 వేలు మొత్తం రూ.12 వేలు రూపాయలను చోరీ చేశారన్నారు. సిబ్బంది క్లూస్ టీమ్‌తో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించామన్నారు. బాదితులు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

ప్రజా సంక్షేమమే వైకాపా ధ్యేయం

పులివెందుల, జూలై 26, ప్రభాతవార్త ః

ప్రజా సంక్షేమమే వైకాపా ధ్యేయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని సీఎం క్యాంప్ కార్యాలయ ఆవరణలో బుధవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం ఇక్కడికి వచ్చి ఎంపీని కలిసి సమస్యలు విన్నవించారు. ఇందుకు స్పందించిన ఎంపీ వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.

మౌలిక సదుపాయాలు కల్పిద్దాం - డ్రాప్ ఔట్స్ లేకుండా చేద్దాం

– మండల ప్రత్యేక అధికారి పి. రాజశేఖర్ రెడ్డి

రాయచోటి టౌన్, జులై 26ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాల కల్పించిద్దాం, డ్రాప్ ఔట్స్ లేకుండా చేద్దామని అన్నమయ్య జిల్లా పట్టు పరిశ్రమశాఖ అదికారి, రాయచోటి మండల ప్రత్యేక అధికారి పి. రాజశేఖర్‌రెడి డగ్రామ సచివాలయం ఉద్యోగులను ఉద్దేశిం చి అన్నారు. ఆయన బుధవారం ఉదయం మాధవరం-2 గ్రామ సచివాలయ కార్యాలయ సిబ్బందితో సమావేశమై సమీక్ష చేశారు. బడి ఈడి పిల్లలు ఎందుకు వెళ్లాలేదని, డ్రాప్ ఔట్స్ఎందుకు న్నారని సిబ్బందిని ఆయన ప్రశ్నించారు. పాత సైకంవారిపల్లె నుండి మాధవరంకు వెళ్లే రోడ్డు పాడైపోవడంతో గతంలో ఉన్న బస్సు సౌకర్యం కూడా నేడు లేనందున ఆడ పిల్లల రక్షణ దృష్టిలో పెట్టుకొని బడికి పంపడం లేదని తల్లిదండ్రులు చెప్పుతున్నట్లు సిబ్బంది ఆయనకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రడ్డు నిర్మాణానికి బస్సు సౌకర్యం కోసం ప్రజాప్రతినిధులు అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఈవోపిఆరైర్ట సురేష్‌బాబు, ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం కోఆర్డినేటర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, గ్రామసచివాలయ కార్యదర్శి షేక్

మొహరం వేడుకల్లో మేడా, ఆకేపాటి

భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకలు

రాజంపేట అర్బన్, జులై 26 ప్రభాతవార్త

హిందూ ముస్లిం సోదరులు సమైక్యంగా నిర్వహించే మొహరం వేడుకలు రాజంపేట మండలంలో బుధవారం ఘనంగా జరిగాయి రాజంపేట పట్టణం నాగుల మాను వద్ద మొహరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొహరం వేడుకల్లో ఎమ్మెల్యే మేా మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముస్లిం నేతలతో కలిసి పాల్గొన్నారు. అలాగే ఆకేపాడులో జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి దంపతులు మొహరం వేడుకల్లో పాల్గొన్నారు. పీర్ల వద్ద పూల ఛాదర్‌లు ఆకేపాటి సమర్పించారు. భక్తిశ్రద్ధలతో పీర్లను మొక్కారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు ఆకేపాటి మురళి, గండికోట గుల్జార్‌బాషా, షామీర్‌బాషా, ఖాజామొహిద్దీన్, గౌసుబాషా, కౌన్సిలర్ సనిశెట్టి నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిట్వేలి పాఠశాల కాంప్లెక్సు స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ

చిట్వేలి, జులై 26 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ అధికారులు కోదండనాయుడు, ఈశ్వరయ్య, చిట్వేలి కాంప్లెక్సు పరిధి ప్రధానోపాధ్యాయులు పి.పురుషోత్తం రెడ్డి వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మంగళ, బుధ రెండు రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇంటర్ యాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ వినియోగం, డిజిటలైజేషన్ ద్వారా విద్యార్థులకు విద్యాబోధనను ఎలా అందించాలి, సృజనాత్మక ఆలోచనను ఎలా పెంపొందించాలి, అంతర్జాతీయ ప్రొఫిసియన్సి టెస్టు టోఫెల్ తదితర వాటిపై శిక్షణ అందించినట్లు అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా